


పోలీస్ స్టేషన్ల కు చేరిన ప్రశ్నాపత్రాల బండిల్స్

సీసీ కెమెరాల నిఘాలో పరీక్షల నిర్వహణ

నేడు స్టేషన్లకు చేరనున్న మరో రెండు సెట్ల ప్రశ్న పత్రాలు

ఆన్లైన్లో అందుబాటులో హాల్ టికెట్లు

నిమిషం నిబంధన ఎత్తివేత

## పకడ్బందీగా పరీక్షల నిర్వహణ


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 22, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు




# లెక్కలు చెప్పకపోతే కుర్చీ ఖాళీ!

## గెలిచినా ఓడినా...లెక్కలు చెప్పాల్సిందే

2లో

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త: ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇటీవల ముగిసిన గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులపై ఎన్నికల సంఘం కఠినంగా వ్యవహరించేందుకు సిద్ధమైంది. ఎన్నికల ఖర్చుల లెక్కలను నిర్దిష్ట గడువులోగా సమర్పించని అభ్యర్థులపై అనర్హత వేటు తప్పదని అధికారులు స్పష్టం చేశారు. గెలిచిన అభ్యర్థులు కూడా ఖర్చు వివరాలు సమర్పించకపోతే వారి పదవులు రద్దయ్యే ప్రమాదం నెలకొంది. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 73 మండలాల్లోని 1782 గ్రామపంచాయతీల పరిధిలో 15,586 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో అభ్యర్థులు పోటీ చేశారు. అలాగే 17 మున్సిపాలిటీల్లో 407 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు ముగిశాయి.

- గడువు దాటితే వేటే.. గెలిచిన వారికి పదవి పోయే ప్రమాదం..
- నిర్లక్ష్యం వహిస్తే అసలుకే మోసం
- గడువు ముగుస్తున్న ఎన్నికల్లో పోటీ చేసి లెక్కలు చూపని అభ్యర్థులు
- ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1782 జీపీల్లో, 15 586 వార్డు స్థానాలకు, 17మున్సిపాలిటీల్లో, 407 వార్డు స్థానాలకు ముగిసిన పోలింగ్
- గడువు దాటితే పదవికి గుడ్‌బై!
- ఖర్చుల లెక్కలు సమర్పించని అభ్యర్థులపై అనర్హత ఖడ్గం
- ఉమ్మడి నల్గొండలో వేలాది అభ్యర్థులకు ఎన్నికల సంఘం అల్టిమేటం



## ఏడిఏ ఇంటిపై ఏసీబీ దాడులు...

2లో

గరిడేపల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త : సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు లో వ్యవసాయ శాఖలో ఏడిఏగా పనిచేస్తున్న సుందరి కిరణ్ ఇంటిపై శనివారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఉదయం 5 గంటలకే సుందరి కిరణ్ స్వగ్రామమైన పొనుగోడు లో ఉన్న ఇంటికి ఏసీబీ అధికార బృందాలు చేరుకున్నాయి. సుమారు 7 గంటల పాటు అధికారులు సోదాలు నిర్వహించారు. అనేక విషయాలపై ఆరా తీశారు. దాడులు నిర్వహించిన సమయంలో స్వగ్రామమైన పొను గోడు ఇంటిలోనే ఏడిఏ కిరణ్ ఉన్నారు. ఆయన సమక్షంలోనే అధికారులు సోదాలు నిర్వహించారు.

**ఏడిఏ కిరణ్‌కు సంబంధించిన ఏడు చోట్ల ఏకకాలంలో దాడులు.. స్వగ్రామం పొనుగోడులో దాడులు నిర్వహించిన అధికారులు**

**మహబూబ్ నగర్‌లో ఫిర్యాదు**

**గతంలో సూర్యపేట జిల్లాలో డిఆర్డిఏ పిడిగా పనిచేసిన కిరణ్**




## నిండు ప్రాణం ఖరీదు రూ.80 లక్షలు

- వి.జె. సాయి కంపెనీలో మృతి
- పరిహారం ప్రకటించిన యాజమాన్యం
- భయంతో బిక్కుబిక్కుమంటున్న దోతి గూడెం ప్రజలు
- తూతూ మంత్రంగా తనిఖీలు..
- మామూళ్ల మత్తులో అధికారులు, కాలుష్యం కోరల్లో గ్రామాలు

భూదాన్ పోచంపల్లి, ప్రభాతవార్త: భూదాన్ పోచంపల్లి మండలంలోని దోతి గూడెం గ్రామ శివారులో ఉన్న వి.జె. సాయి కెమికల్ కంపెనీలో జరిగిన ప్రమాదం మరో కుటుంబాన్ని శోకసంద్రంలో ముంచింది. కంపెనీలో పని చేస్తున్న దార ప్రవీణ్ అనే కార్మికుడు విధి నిర్వహణలో ఉండగా ప్రమాదానికి గురై మృతి చెందడంతో స్థానికంగా తీవ్ర ఆందోళన నెలకొంది. మృతుడి కుటుంబానికి కంపెనీ యాజమాన్యం రూ.80 లక్షల పరిహారం ప్రకటించగా, తక్షణ సాయంగా రూ.5 లక్షలు అందజేసింది. అయినప్పటికీ, తరచూ జరుగుతున్న ప్రమాదాల నేపథ్యంలో పరిహారం కాదు, ప్రాణ భద్రత కావాలని కార్మికులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# లెక్కలు చెప్పకపోతే కుర్చీ ఖాళీ!

### గెలిచినా ఓడినా...లెక్కలు చెప్పాల్సిందే

### గడువు దాటితే వేటే.. గెలిచిన వారికి పదవి పోయే ప్రమాదం..

### నిర్లక్ష్యం వహిస్తే అసలుకే మోసం

### గడువు ముగుస్తున్న ఎన్నికల్లో పోటీ చేసి లెక్కలు చూపని అభ్యర్థులు

### ఉమ్మడి నల్గొండ జిల్లాలో **1782** గ్రామపంచాయతీల్లో,**15 586** వార్డు స్థానాలకు, **17**మున్సిపాలిటీల్లో, **407** వార్డు స్థానాలకు ముగిసిన పోలింగ్ గడువు దాటితే పదవికి గుడ్‌బై!

### ఖర్చుల లెక్కలు సమర్పించని అభ్యర్థులపై అనర్హత ఖడ్గం

### ఉమ్మడి నల్గొండలో వేలాది అభ్యర్థులకు ఎన్నికల సంఘం అల్టిమేటం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇటీవల ముగిసిన గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులపై ఎన్నికల సంఘం కఠినంగా వ్యవహరించేందుకు సిద్ధమైంది. ఎన్నికల ఖర్చుల లెక్కలను నిర్దిష్ట గడువులోగా సమర్పించని అభ్యర్థులపై అనర్హత వేటు తప్పదని అధికారులు స్పష్టం చేశారు. గెలిచిన అభ్యర్థులు కూడా ఖర్చు వివరాలు సమర్పించకపోతే వారి పదవులు రద్దయ్యే ప్రమాదం నెలకొంది. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 73 మండలాల్లోని 1782 గ్రామపంచాయతీల పరిధిలో 15,586 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో అభ్యర్థులు పోటీ చేశారు. అలాగే 17 మున్సిపాలిటీల్లో 407 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు ముగిశాయి. ఈ ఎన్నికల్లో గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రతి అభ్యర్థి ఎన్నికల ఖర్చుల పూర్తి వివరాలను నమోదు చేసి అధికారులకు సమర్పించాల్సి ఉంటుంది. వాస్తవంగా ఎన్నికల ఫలితాలు వెలువడనాటి నుంచి 45 రోజుల్లోపు పోటీ చేసిన అభ్యర్థులందరూ ఎన్నికల ఖర్చుల వివరాలను సంబంధిత అధికారులకు అందజేయాల్సిన అవసరం ఉంది. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన సర్పంచులు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు నిర్దిష్ట గడువు లోపు ఎన్నికల ఖర్చుల వివరాలను సమర్పించకపోవడంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో అనేకమంది తమ పదవులను కోల్పోయిన సంఘటనలు సైతం లేకపోలేదు. ఇదిలా ఉండగా పోటీ చేసి గెలుపొందిన అభ్యర్థుల పదవులను కోల్పోవడంతో పాటు వచ్చే ఆరేళ్లలోపు ఏ ఎన్నికల్లో పోటీ చేయకుండా ఎన్నికల సంఘం నిబంధనల ను విధించింది. దీంతో అనేకమంది ఆశావాహులు పోటీ చేయలేని పరిస్థితి నెలకొన్న పరిస్థితులు అనేకం ఉన్నాయి.

#### గడువు ముగింపు దశలో.. పెరుగుతున్న టెన్షన్...

ఫలితాలు ప్రకటించిన తేదీ నుంచి నిర్దిష్ట గడువులోగా ఖర్చు లెక్కలు సమర్పించాల్సి ఉండగా, ఇంకా అనేక మంది అభ్యర్థులు నిర్లక్ష్యం వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే పలువురికి నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. గడువు దాటితే ఎన్నికల చట్టం ప్రకారం అనర్హత ప్రకటించడం, పదవి నుంచి తొలగించడం, భవిష్యత్ ఎన్నికల్లో పోటీకి నిషేధం విధించడం వంటి చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు.

#### గెలిచినా నిబంధనలు పాటించాల్సిందే...

ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులు కూడా ఖర్చుల లెక్కలు సమర్పించకపోతే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ఖర్చుల లెక్కలు సమర్పించని అభ్యర్థుల జాబితాను అధికారులు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. దీంతో గెలిచిన ప్రజాప్రతినిధుల్లో ఆందోళన నెలకొంది.

#### పారదర్శకతకే ఖర్చు లెక్కల విధానం...

ఎన్నికల్లో అధిక ఖర్చులు, అక్రమ లావాదేవీలను అరికట్టేందుకు ఎన్నికల ఖర్చు లెక్కలు సమర్పించడం తప్పనిసరి చేశారు. ప్రతి ఖర్చుకు సంబంధించిన రసీదులు, వివరాలను నమోదు చేసి సంబంధిత ఎంపీడీఓ లేదా మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుంది.

#### అప్రమత్తం కాకపోతే రాజకీయ భవిష్యత్ ప్రమాదంలో...

ఉమ్మడి నల్గొండ జిల్లాలో వేలాది మంది అభ్యర్థులు పోటీ చేసిన నేపథ్యంలో, గడువు ముగియకముందే ఖర్చు లెక్కలు సమర్పించాలని అధికారులు పునరుద్ఘాటిస్తున్నారు. నిర్లక్ష్యం వహించిన అభ్యర్థులు తమ రాజకీయ భవిష్యత్‌ను తామే ప్రమాదంలోకి నెట్టుకున్నట్టేనని హెచ్చరిస్తున్నారు.గెలుపు ఆనందం కాపాడుకోవాలంటే ఖర్చుల లెక్కలు చెప్పడం తప్పనిసరి అని ఎన్నికల సంఘం స్పష్టం చేస్తోంది.

# నిండు ప్రాణం ఖరీదు రూ.80 లక్షలు

### కెమికల్ కంపెనీల కాటుకు మరో బలి

### వి.జె. సాయి కంపెనీలో కార్మికుడు మృతి

### పరిహారం ప్రకటించిన యాజమాన్యం

### సారు మాకొద్దు ఈ కంపెనీలు..

### భయంతో బిక్కుబిక్కుమంటున్న దోతి గూడెం ప్రజలు

### తూతూ మంత్రంగా తనిఖీలు..

### మామూళ్ల మత్తులో అధికారులు, కాలుష్యం కోరల్లో గ్రామాలు

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** భూదాన్ పోచంపల్లి మండలంలోని దోతి గూడెం గ్రామ శివారులో ఉన్న వి.జె. సాయి కెమికల్ కంపెనీలో జరిగిన ప్రమాదం మరో కుటుంబాన్ని శోకసంద్రంలో ముంచింది. కంపెనీలో పనిచేస్తున్న దార ప్రవీణ్ అనే కార్మికుడు విధి నిర్వహణలో ఉండగా ప్రమాదానికి గురై మృతి చెందడంతో స్థానికంగా తీవ్ర ఆందోళన నెలకొంది. మృతుడి కుటుంబానికి కంపెనీ యాజమాన్యం రూ.80 లక్షల పరిహారం ప్రకటించగా, తక్షణ సాయంగా రూ.5 లక్షలు అందజేసింది. అయినప్పటికీ, తరచూ జరుగుతున్న ప్రమాదాల నేపథ్యంలో పరిహారం కాదు, ప్రాణ భద్రత కావాలని కార్మికులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

#### నిబంధనలకు తూట్లు.. కాలుష్యంతో అల్లాడుతున్న గ్రామాలు...

దోతి గూడెం పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన రసాయన పరిశ్రమలు కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటించకుండా యథేచ్ఛగా వ్యవహరిస్తున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఫ్యాక్టరీల నుంచి వెలువడుతున్న విష వాయువులు, రసాయన వ్యర్థాలతో గాలి, నీరు కలుషితమై ప్రజలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. పంటలు దెబ్బతినడం, తాగునీరు కలుషితం కావడం వంటి సమస్యలు రోజువారీగా ఎదురవుతున్నాయని వాపోతున్నారు.నిత్యం ప్రమాదాలు..

#### భయాందోళనలో కార్మికులు...

కెమికల్ కంపెనీలలో తరచూ ప్రమాదాలు, లీకేజీలు జరుగుతున్నప్పటికీ, యాజమాన్యాలు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయడం లేదని కార్మికులు ఆరోపిస్తున్నారు. సరైన రక్షణ పరికరాలు లేకుండా పని చేయాల్సి వస్తోందని, ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తూతూ మంత్రంగా తనిఖీలు..

#### ప్రజల్లో ఆగ్రహం...

కాలుష్య నియంత్రణ మండలి, సంబంధిత అధికారులు పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. తనిఖీలు కేవలం నామమాత్రంగానే జరుగుతున్నాయని, అధికారులు కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

#### మాకొద్దు ఈ కంపెనీలు, గ్రామస్తుల ఆవేదన...

నిత్యం ప్రమాదాలు, కాలుష్యంతో జీవించడం కష్టంగా మారిందని గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాణ భద్రతకు హామీ ఇవ్వలేని కంపెనీలు తమ ప్రాంతంలో కొనసాగకూడదని, ప్రభుత్వం వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

#### కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్..

ప్రమాదానికి బాధ్యులపై కేసులు నమోదు చేసి, భద్రతా ప్రమాణాలు పాటించని పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, కార్మిక సంఘాలు కోరుతున్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, కాలుష్య నియంత్రణ అధికారులు సమగ్ర తనిఖీలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఏడిఏ ఇంటిపై ఏసీబీ దాడులు...

### ఏడిఏ కిరణ్‌కు సంబంధించిన ఏడు చోట్ల ఏకకాలంలో దాడులు

### స్వగ్రామం పొనుగోడులో దాడులు నిర్వహించిన అధికారులు

### మహబూబ్ నగర్ లో ఫిర్యాదు

### గతంలో సూర్యాపేట జిల్లాలో డిఆర్డిఏ పిడిగా పనిచేసిన కిరణ్

**గరిడేపల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు లో వ్యవసాయ శాఖలో ఏడిఏగా పనిచేస్తున్న సుందరి కిరణ్ ఇంటిపై శనివారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహిం చారు. ఉదయం 5 గంటలకే సుందరి కిరణ్ స్వగ్రామమైన పొనుగోడు లో ఉన్న ఇంటికి ఏసీబీ అధికార బృందాలు చేరుకున్నాయి. సుమారు 7 గంటల పాటు అధికారులు సోదాలు నిర్వహించారు. అనేక విషయాలపై ఆరా తీశారు. దాడులు నిర్వహించిన సమయంలో స్వగ్రామమైన పొను గోడు ఇంటిలోనే ఏడిఏ కిరణ్ ఉన్నారు. ఆయన సమక్షంలోనే అధికారులు సోదాలు నిర్వహించారు. దాడుల విషయంపై మహబూబ్‌నగర్ జిల్లా ఎసిబి డిఎస్పి బాలకృష్ణ మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లాలో వచ్చిన ఫిర్యాదు మేరకు ఈ దాడులు నిర్వహించినట్లు వివరించారు. ప్రస్తుతం ఏ డి ఏ కిరణ్ వ్యవసాయ శాఖలో నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తిలో విధులు నిర్వహిస్తున్నారు. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయంటూ ఫిర్యాదులు అందిన కారణంగా అధికారులు ఈ దాడులు నిర్వహించినట్లు తెలిపారు. సుందరి కిరణ్‌కు సంబంధించిన వివిధ ప్రాంతాల్లో ఉన్న ఏడు చోట్ల ఏకకాలంలో సోదాలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామాల్లోని కిరణ్ సొంత ఇంటిలో దాడులు చేయగా, నేరేడుచర్ల పట్టణంలోని భాగస్వా ములుగా ఉన్న అవని రైస్ మిల్లులో కూడా సోదాలు నిర్వహించి వివరాలు రాబట్టారు. దీంతోపాటు గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలోని కిరణ్ అత్తగారు ఇంటిలో, ఆయన కూతురు గ్రామమైన అనంతగిరి మండలం లోని అమీనాబాద్‌లో, సూర్యాపేట పట్టణంలోని ఆయన నివాసం ఉంటున్న కిరాయి ఇంటిలో, రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలోని కిరాయి ఇంటిలో దాడులు నిర్వహించి నట్లు అధికారులు వెల్లడించారు. నేరేడుచర్ల పట్టణంలో నల్లగొండ జిల్లా ఎసిపి డిఎస్పి జగదీష్ చంద్ర ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఇంకా పూర్తి స్థాయిలో దాడులు నిర్వహించి వివరాలు రాబట్టాలని అనంతరం పూర్తి సమాచారాన్ని అధికారికంగా వెల్లడిస్తామని ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ తెలిపారు. వచ్చిన ఫిర్యాదు మేరకు ఏ డి ఏ కిరణ్ ను విచారణ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# పకడ్బందీగా పరీక్షల నిర్వహణ

### పోలీస్ స్టేషన్ల కు చేరిన ప్రశ్నాపత్రాల బండిల్స్

### నిమిషం నిబంధన ఎత్తివేత

### సీసీ కెమెరాల నిఘాలో పరీక్షల నిర్వహణ

### నేడు స్టేషన్లకు చేరనున్న మరో రెండు సెట్ల ప్రశ్న పత్రాలు

### ఆన్లైన్లో అందుబాటులో హాల్ టికెట్లు




**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఇప్పటికే పరీక్షా కేంద్రాలను కేటాయించారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. సి ఎస్ లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, ఇన్విజిలేటర్స్ ను నియమించారు. శిక్షణ కూడా ఇచ్చారు. పరీక్షలను సీసీ కెమెరాల పర్యవేక్షణలో పకడ్బందీగా నిర్వహించాలని అధికారులు ఆదేశించారు. దీంతో పరీక్షల్లో అవకతవకలు చోటు చేసుకోకుండా పటిష్టంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. ఈనెల 25న వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఒకరోజు మొదటి సంవత్సరము మరుసటి రోజు ద్వితీయ సంవత్సరము పరీక్షలు జరుగుతాయి. జిల్లాలో 30 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాల పరిధిలోని పోలీస్ స్టేషన్లకు శనివారము ప్రశ్నాపత్రాల ఏ సెట్ బండిల్సు చేరాయి. పరీక్షల నిర్వాహకులు ప్రశ్నాపత్రాల బండిల్స్ పోలీస్ స్టేషన్లలో భద్రపరిచారు. జిల్లా పరిధిలోని పరీక్షా కేంద్రాలకు మూడు రూట్ల ద్వారా ప్రశ్నాపత్రాలను తరలించారు. మొదటి రూటులో సూర్యాపేట, రెండో రూట్లో నిమ్మి కళ్ళు, తుంగతుర్తి, తిరుమలగిరి మూడో రూట్ లో కోదాడ, నడిగూడెం, హుజూర్నగర్, మట్టపల్లి, నేరేడుచర్ల పరీక్షా కేంద్రాలకు సెట్ ఏ ప్రశ్న పత్రాలను పోలీసు బందోబస్తుతో వాహనాలలో తరలించారు. సూర్యాపేట పట్టణంలోని 12 పరీక్షా కేంద్రాలకు సంబంధించిన ప్రశ్న పత్రాలను సూర్యాపేట పోలీస్ స్టేషన్లో స్ట్రాంగ్ రూములో భద్రపరిచారు. డీఈసీ కన్వీనర్ భాను నాయక్ సభ్యులు రాజమోహన్ దుర్గాప్రసాదులు సందర్శించి పరిశీలించారు. సెట్ బి సెట్ సి కృష్ణ పత్రాలు నేడు ఆయా పోలీస్ స్టేషనులకు చేరుకుంటాయి. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఈనెల 25 నుంచి మార్చి 18 వరకు జరుగుతాయి. ఈ విద్యా సంవత్సరం నిమిషం నిబంధన ఎత్తివేశారు. ఐదు నిమిషాల లోపు వచ్చిన వారిని కూడా పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. జిల్లాలోని 30 కేంద్రాల్లో ఒక్కొక్క కేంద్రంలో 8 నుంచి 10 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. జిల్లాలో పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు రెండు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించారు. ప్రిన్సిపాల్, లెక్చరర్ తో కూడిన పరీక్ష కమిటీని ఏర్పాటు చేశారు. వీరు పరీక్షలను నిరంతరము పర్యవేక్షణ చేస్తారు. చైర్మన్గా జిల్లా కలెక్టర్ కో చైర్మన్గా జిల్లా ఎస్పీ ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉంటారు. అంతేకాకుండా డిఐఈఓ సభ్యుడుగా ఉన్న హై పవర్ కమిటీ కూడా పరీక్షలను నిరంతరము పర్యవేక్షిస్తుంది. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. జిల్లాలో ప్రభుత్వ ప్రైవేటు జూనియర్ కళాశాలలు 86 ఉన్నాయి. ఈ కళాశాలలో 16,178 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 6,609 మంది ఒకేషనల్ విభాగంలో 1579 మంది పరీక్షలు రాయనున్నారు. ద్వితీయ సంవత్సరం జనరల్ విభాగంలో 6479 మంది విద్యార్థులు ఒకేషనల్ విభాగంలో 1511 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. హాల్ టికెట్లు ఇంటర్ బోర్డు వెబ్సైట్లో ఉంచారు. విద్యార్థులు హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చు. వెబ్సైట్లో ప్రథమ సంవత్సరం విద్యార్థులు పదవ తరగతి హాల్ టికెట్ నంబర్, పుట్టిన తేదీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరం హాల్ టికెట్ పుట్టిన తేదీ నమోదు చేసి హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకోవచ్చు. మెరుగైన ఫలితాలను సాధించే దిశగా ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ప్రత్యేక తరగతులను నిర్వహించారు. ప్రతి నెల పేరెంట్స్ సమావేశాలు నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు.విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరయ్యేలా తరగతులు వినేలా ఎఫ్ ఆర్ ఎస్ అమలు చేశారు. దీంతో హాజరు శాతం పెరిగింది. ఎంసెట్ కోచింగ్ కూడా ఇచ్చారు. ప్రత్యేక తరగతులు నిర్వహించడంతో విద్యార్థులు కొంతమేరకు ప్రయోజనం పొందారు. రెగ్యులర్ తరగతుల తో పాటు ప్రత్యేక తరగతులు సత్ఫలితాలను ఇచ్చాయని లెక్చరర్లు అంటున్నారు. రెగ్యులర్గా తరగతులకు హాజరుకాని విద్యార్థుల వివరాలను లెక్చరర్లు సేకరించి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకున్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మెరుగైన ఫలితాలు సాధించే దిశగా విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేశారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు అధికారులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. పలువురు ప్రత్యేక అలంకరణలో ఉపాధ్యాయ వృత్తి చేపట్టి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి తమలోని నాయకత్వ లక్షణాలు, బోధనా నైపుణ్యాలను ప్రదర్శించారు. కొందరు విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు, వివిధ హోదాల్లో అధికారులుగా వ్యవహరించి తరగతులను పర్యవేక్షించారు. తమ పాత్రలకు అనుగుణంగా విధులను చక్కగా నిర్వర్తించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది. ప్రతిభ కనబర్చిన వారికి యాజమాన్యం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గుత్తా మహేందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పంతంగి నర్సింహా, పట్ల జనార్ధన్, శేఖర్, రఫీక్, హంసశ్రీ, నిర్మల, ధనలక్ష్మి, నాగమణి, ఉష, గాయత్రి, శ్రీలత, శైలజ, సుష్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# బేటి బచావ్ బేటి పడావ్ అవగాహన

**నార్కట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 21**




మండలం లోని బ్రాహ్మణ వెల్లెంల హై స్కూల్,నార్కెట్ పల్లి మండలం లోని జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో బేటీ బచావో బేటీ పడవోకార్యక్రమం నిర్వహించడం జరిగింది. బాల్య వివాహాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. బాలికలకు బాల్య వివాహాల మీద వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది . ఈ వ్యాసరచన పోటీలో ప్రతిభ చూపించిన బాలికలకు ప్రథమ మరియు ద్వితీయ బహుమతులను ప్రిన్సిపాల్ చేతుల మీదగా అందించడం జరిగినది. ఈ కార్యక్రమానికి బ్రాహ్మణ వెల్లం ఎంఈఓ నరసింహ. మరియు ఉపాధ్యాయులు నార్కెట్పల్లి జెడ్పిహెచ్ఎస్ ప్రిన్సిపల్ రాములు. మరియు సూపర్వైజర్ సరిత ఎం స్ కే శ్రీదేవి మేడం అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# ఎస్టీ విద్యార్థుల ఆందోళన...

**నార్కట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 21**



మహాత్మా గాంధీ యూనివర్సిటీలో గిరిజన విద్యార్థుల హక్కులను ఉల్లంఘిస్తూ, సేవాలాల్ జయంతిని అవమానించారనే ఆరోపణలతో యూనివర్సిటీ మెయిన్ గేటుకు తాళం వేసి ఎస్టీ విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు.కార్యక్రమం నిర్వహిస్తామని ప్రకటించిన విద్యార్థులను కేసులు పెడతామని హెచ్చరించడంతో ఉదయం 10 గంటల నుంచే యూనివర్సిటీ మెయిన్ గేట్ వద్ద ఎస్టీ విద్యార్థులు నిరసనకు దిగారు.ఈ సందర్భంగా ఎంఎల్సీ శంకర్ నాయక్ యూనివర్సిటీ వద్దకు చేరుకుని విశ్వవిద్యాలయం ఉపకులపతి తో ఫోన్ ద్వారా మాట్లాడారు.అనంతరం యూనివర్సిటీ వీసీ స్వయంగా మెయిన్ గేట్ వద్దకు వచ్చి విద్యార్థులను సముదాయించే ప్రయత్నం చేశారు.అయినప్పటికీ విద్యార్థులు తమ డిమాండ్లపై నిలదొక్కుకుని న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.గిరిజన విద్యార్థుల హక్కులను కాపాడాలని, సేవాలాల్ జయంతిని గౌరవప్రదంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# అధైర్య పడొద్దు అన్ని విధాల అండగా ఉంటాం

## మృతురాలి కుటుంబానికి సర్పంచ్

## బండారి నర్సింగం భరోసా

**మల్హర్ రావు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**




మండలంలోని పెద్దతూండ్ల గ్రామపంచాయతీ పరిధిలో గల కిషన్ రావు పల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జోడు వెంకటస్వామి కుమార్తె జోడు అక్షిత దశదినకర్మ శనివారం జరగగా వారి కుటుంబాన్ని పెద్ద తుండ్ల గ్రామ సర్పంచ్ బండారి నర్సింగం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చిన్న వయసులో అక్షిత మృతి చాలా బాధాకరమన్నారు. అధైర్య పడవద్దు ఆదుకుంటామని ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బియ్యని రాజమోళి, జంబోజు సంధ్యారాణి రవీందర్, తాటికొండ కేశవ చారి, బియ్యని శ్రీవాణి కుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**మల్హర్ రావు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

మండలంలోని రుద్రారం గ్రామపంచాయతీ పరిధిలో గల పాత రుద్రారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన జాడి తిరుపతి( వెంకటేష్) కుటుంబాన్ని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బడితేల రాజయ్య మరియు రుద్రారం గ్రామ సర్పంచ్ చంద్రగిరి సంపత్ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మరియు ప్రభుత్వం తరఫున అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం, 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జాడి అనసూయ సమ్మయ్య, జాడి రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల చంద్రమోహన్, చిగురు సదయ్య, ప్రభాకర్, నరేందర్, మహేందర్, జాడీ చిన్న రాజయ్య, మంతెన సూర్య కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

# పట్టాభి సీతారామచంద్ర స్వామి మాస కళ్యాణం

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 21**

నార్కెట్పల్లి మండలంలోని మంద్ర, చిన్నతుమ్మలగూడెం శివారులో గల అనంత స్వర్ణ గిరి శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో ఈనెల 25న స్వామివారి మాస కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు, శ్రీ రామదాసు సేవా సమితి అధ్యక్షులు ఉంద్రాలింగారెడ్డి భాగ్యమ్మ దంపతులు తెలిపారు. కల్యాణంలో పాల్గొనదలచిన భక్తులు 9849383621 చరవానిపై సంప్రదించాలని, కల్యాణోత్సవం అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయదలచిన వారు నిర్వాహకులను సంప్రదించాలని కోరారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు

## ఘనంగా హ్యూమన్ రైట్స్ సేవా కార్యక్రమం

**మలహార్ రావు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు జ్యోతిష్య రెడ్డి ఆదేశాల మేరకు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు వీరమనేని సంపత్ రావు ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 80మంది విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్లు మరియు పెన్నులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు మాట్లాడుతూ.. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి చదివి, పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో విద్య ద్వారానే మార్పు సాధ్యమని, పేద విద్యార్థులకు తమ వంతు సహాయం అందించడం సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు నైతిక మద్దతునిచ్చేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. ఈ సేవా కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ జనరల్ సెక్రటరీ రాజేందర్, మహిళా విభాగం అధ్యక్షురాలు మంజుల రెడ్డి, సభ్యులు అశోక్, ప్రసాద్, కుమార్, రాజాబాపు, అశోక్, నాగరాజుతో పాటు కళాశాల బోధన సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమకు పరీక్షా సామగ్రి అందించినందుకు విద్యార్థులు, సిబ్బంది హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రవర్తనా వ్యసనాలు మీద రాష్ట్రస్థాయి మానసిక వైద్య సదస్సు

నార్కెట్పల్లి కామినేని వైద్య విజ్ఞాన సంస్థ లోని మానసిక వైద్య విభాగం అద్వర్యంలో 21 ఫిబ్రవరి నాడు "ప్రవర్తనా వ్యసనాలు " మీద రాష్ట్రస్థాయి మానసిక వైద్య సదస్సు నిర్వహించారు. మారుతున్న జీవనశైలిలో స్మార్ట్ ఫోన్ ఉపయోగం సర్వసాధారపమైనది,కాని ఎక్కువ శాతం యువత తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకపోవడం వలన స్మార్ట్ ఫోన్ ని దుర్వినియోగం చేయడం జరుగుతున్నదని వైద్యులు అన్నారు. స్మార్ట్ ఫోన్ దుర్వినియోగం వల్ల యువత సోషల్ మీడియా, ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ జూదం, నీలిచిత్రాలు, డేటింగ్ ఆప్స్, ఆన్లైన్ షాపింగ్ లాంటి ప్రవర్తనా వ్యసనాలకు అధికశాతంలో బానిసలు అవుతున్నారని అధ్యయనాలు చెప్తున్నవి. రాష్ట్రంలోని ప్రముఖ సైకియాట్రిస్ట్ల ద్వారా ప్రవర్తనా వ్యసనాల యొక్క కారకాలు, మానసిక లక్షణాలు, వైద్య మార్గాలు, నివారణ చర్యల గురించి ఇతర వైద్యులకి, వైద్య విద్యార్థులకి అవగాహన కల్పించడానికి ఈ సదస్సు నిర్వహించామని సదస్సు ఛైర్పర్సన్, మానసిక వైద్య విభాగం హెచ్.వో.డి. డా.వి. విశ్వక రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో కామినేని వైద్య విజ్ఞాన సంస్థ ప్రిన్సిపాల్ డా. బి.ఎస్. లక్ష్మణ్ సింగ్, వైస్ ప్రిన్సిపాల్స్ డా. రంగారావు, డా. సతీష్, సూపరింటెండెంట్ డా. రామ్ మోహన్. మానసిక వైద్యులు డా. స్రవంతి, డా. దరణీధర్, డా. నాగరజిత, డా. సాయికృష్ణ, మరియు 150 మంది ఇతర వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొని ఈ వైద్య సరస్సును విజయవంతం చేశారు.



**NOTICE**

It is to inform that Sri Pinnamareddy Ratna Reddy, S/o Ram Reddy, proprietor of Industrial Shed No.D2 admeasuring 1361.67 Sq.Yds, with survey no's 126,127,130and part of 131 ,Located at B.Madharam , according boundaries North:D3-shed, south:D1-shed, East:Road, west:E2-shed( M/s Sujatha Auto Enterprises)Which has been purchased by him from formerly known APIIC (present TSIIC) (vide Sale deed document No.105 of 1996 of SRO Suryapet), above said property is transferred in my client favour i.e Pinnamareddy Prabhakar Reddy s/o Papi Reddy, by the way of Will Deed Dt. 25-01-2010. Now Mr. Ratna Reddy is no more. Now my client Mr. Prabhakar Reddy want sell the above said property to third parties. Hence it is here by requested to submit your objections (if any) to below mentioned address immediately.Regards..

Guduguntla Prakash
Advocate,
Suryapet 91604 44588

## బ్రహ్మోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ



మునగాల, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :

మండల పరిధిలోని రేపాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల గోడపత్రికను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి శనివారం ఆయన నివాసం లో ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 26 నుంచి మార్చి 7వ తారీకు వరకు దేవాలయం నందు స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు దేవాలయ కమిటీ అన్నిరకాల ఏర్పాటు పూర్తి చేసిందన్నారు, మార్చి రెండవ తేదీన సోమవారం అర్ధరాత్రి 12 గంటలకు స్వామి వారి కళ్యాణంనిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.మునగాల మండలం జిల్లావ్యాప్తం గా వివిధ మండలాల నుండి భారీ ఎత్తున తరలి వచ్చే ప్రజలకు, భక్తులకు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా దేవాలయ కమిటీ తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటయ్య, దేవాలయ కమిటీ చైర్మన్ సారిక రామయ్య యాదవ్, దేవాలయ కమిటీ సభ్యులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానం చైర్మన్ రామదాసు ప్రత్యేక పూజలు.



.రాజాపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

రాజాపేట మండలం రఘునాథపురం లోని శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ను శనివారం ఆలయ చైర్మన్ చింతక్రింది రామదాసు హైదరాబాద్ వాసులు బొమ్మ గణేష్ లు శ్రీ స్వామివారిని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీనివాసచార్యులు వారికి శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి వేద ఆశీర్వచనం చేసి శ్రీస్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి ఆలయ ధర్మకర్తలు భోగ లక్ష్మీనారాయణ, బోద్దుల వెంకటేశం వల్లకాటి బాబురావు సామల భాస్కర్, భాస్కర్, పాశి కంటి వెంకటేశం,బింగి శివరాజ్,చింతపండు శ్రీధర్ రావు, ఉప్పల రమేష్,కటకం సంతోష్, చెన్న బాల సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## కోనాపూర్ లో ఉచిత మెగా వైద్య శిబిరం

తుర్కపల్లి ,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం కోనాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ చాడ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మెడిసిటీ హాస్పటల్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు బీపీ, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెడిసిటీ హాస్పిటల్ డాక్టర్లు, పంచాయతీ కార్యదర్శి సందీప్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు

## బిజెపి నేతల ముందస్తు అరెస్టులు

కట్టంగూర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త,



ఇండియా ఏఐ ఎక్స్ పోలో కాంగ్రెస్ గుండాలు భారత మండపంపై దాడి చేసి దేశ ప్రధాని నరేంద్ర మోదీని అవమాన పరిచే వీడియోలు చేసిన దానికి నిరసనగా భారతీయ జనతా యువ మోర్చా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీ భవన్ ముట్టడికి పిలుపునిస్తే అధికారం అడ్డు పెట్టుకొని బిజెపి కార్యకర్తలను అక్రమ అరెస్ట్ చేపిస్తున్నారని బిజెపి జిల్లా కార్యదర్శి పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్ విమర్శించారు. ఈమేరకు శనివారం పోలీసులు బీజేవైఎం నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ గుండాలు దేశ ప్రధాని దొలికి వస్తే బీజేవైఎం ఎంతవరకు అయినా పోవడానికి సిద్ధంగా ఉంటుందని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో బిజెపి జిల్లా కార్యదర్శి పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పులకరం శంకర్, మండల అధ్యక్షులు నీలం నాగరాజు, జిల్లా నాయకులు గున్నాల నాగరాజు, యువమోర్చ మండల అధ్యక్షులు బత్తిని నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి ఐతగోని శివ, ఉపాధ్యక్షులు చెరుకు నాగరాజు, సుంకరబోయిన నవీన్, అంతటి రాజు, ఉడుగుండ్ల శేఖర్, గంగాదేవి నవీన్, కళ్యాణ్, కొర్వి శ్రవణ్.. తదితరులు ఉన్నారు.

## పోలీస్ స్టేషన్ కు చేరిన ఇంటర్ ప్రశ్నాపత్రాల బండిల్స్



నడిగూడెం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

ఈనెల 25 నుంచి జరిగే ఇంటర్ వార్షిక పరీక్షలకు సంబంధించిన ప్రశ్న పత్రాలు సెట్ ఏ శనివారం నడిగూడెం పోలీస్ స్టేషన్ కు చేరాయి. పరీక్షల నిర్వాహకులు ప్రశ్నాపత్రాలను స్ట్రాంగ్ రూములో భద్రపరిచారు. నడిగూడెంలో సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పరీక్ష కేంద్రాల పర్యవేక్షకులు డి విజయ నాయక్ ,సిహెచ్ వాణి, డిపార్ట్మెంట్ అధికారులు రాజు, రవికుమార్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ మండప నిర్మాణానికి విరాళం

నడిగూడెం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :



స్థానిక శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం దేవాలయాముకు అనుసంధానంగా రామ్ నగర్ లో నిర్మాణం చేస్తున్న కళ్యాణ మండపానికి దాతలు ముందుకు వచ్చి విరాళం అందజేశారు.కీర్తి శేషులు కున్నె గౌరయ్య బసవ లింగమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు కున్నె నాగేశ్వరరావు ఊర్మిళ దంపతులు( 50 సిమెంట్ కట్టలు)15,11600 విరాళంగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు భవిరిశెట్టివెంకటరత్నం, కొండా వెంకట సత్యనారాయణ, పసుపులేటి బిక్షం , వందనపు దయాకర్ ,వందనపు సూర్యప్రకాశరావు, చెన్నూరు వెంకటేశ్వర్లు (బాబు) ,దివ్వెల శ్రీనివాసరావు, బుస్సా మహేష్ ,గజ్జ అప్పారావు , వందనపు మోహన్ రావు, బోనగిరి ఉపేందర్ ,చెన్నూరు లోకేశ్వరరావు, ఎస్ ఎన్. మూర్తి,వందనపు మోహన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కిట్స్ విద్యార్థుల క్షేత్ర స్థాయి పర్యటన :

కోదాడ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:



స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్ లో భాగంగా బీటెక్ ఈఈఈ రెండవ సంవత్సరం విద్యార్థులు శనివారం సీలేరు పవర్ ప్లాంట్ సందర్శించారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో సీలేరు విద్యుత్ సంస్థ సీనియర్ అసిస్టెంట్ ఇంజనీర్స్ ప్రసాద్, లక్ష్మణ్ లు విద్యార్థినులకు విద్యుత్ ఉత్పత్తి, ప్రాధాన్యత లను విద్యార్థులకు వివరించారు. ఈ విజిట్ లో కళాశాల అధ్యాపకులు రామకృష్ణ, మోనిక, విద్యార్థులు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ, డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు,విభాగాధిపతి డాక్టర్ శివాజీ లు పాల్గొన్నారు.




## ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు సిద్ధం



నడిగూడెం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

ఉమ్మడి గురుకులాల్లో 202627 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతిలో ప్రవేశానికి ఈనెల 22న ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహించేందుకు స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి తెలిపారు. నడిగూడెం గురుకుల పాఠశాల కేంద్రంలో 600 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు పేర్కొన్నారు. ఐదవ తరగతిలో ప్రవేశంతో పాటు 6,7,8,9 తరగతులలో మిగిలిపోయిన సీట్లకు కూడా ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. గంట ముందు పరీక్షా కేంద్రంలోకి అనుమతించనున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి హాల్ టికెట్, పరీక్షా ప్యాడు, బ్లూ బ్లాక్ పెన్నులు తప్పనిసరిగా తెచ్చుకోవాలి అన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్, తాగునీటి సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.

## జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

నడిగూడెం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :



మండలంలోని బృందావనపురం గ్రామానికి చెందిన కాసాని సాయి జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 24 నుండి 27 వరకు గుజరాత్ రాష్ట్రంలో జరిగే పురుషుల జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారు. 74 వ జాతీయ కబడ్డీ పురుషుల జట్టులో సాయికి స్థానం లభించింది. నిరుపేద కుటుంబంలో జన్మించిన సాయి అంచలంచలుగా ఎదుగుతూ జాతీయస్థాయిలో స్థానం సంపాదించి అందరి ప్రశంసలను పొందారు. మండలంలో జాతీయ స్థాయి ఎంపికైన క్రీడాకారుడుగా సాయి గుర్తింపు పొందారు. అవకాశం కల్పించిన రాష్ట్ర, జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు వీరేందర్, ప్రభాకర్ రెడ్డి, నామా నరసింహారావు లకు కృతజ్ఞతలు తెలిపారు. మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పేరెల్లి కోటి, తదితరులు సాయిని అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని మండలానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.

## నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు

నడిగూడెం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :



మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో వేసవి కాలంలో నీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు చర్యలను గ్రామపంచాయతీ సర్పంచ్ విమల పొంగు సరోజినీ రంగయ్య, ఉప సర్పంచ్ నలమాద వీరబాబు చేపట్టారు. బోరు బావులను మరమ్మతులు చేయిస్తున్నారు. శనివారం గ్రామంలో బోరుబావులను కడిగించారు. ఈ వేసవిలో ఎండలు తీవ్రంగా ఉండనున్న నేపథ్యంలో ముందస్తుగా తాగునీటి సమస్య ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు అందజేస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం పౌష్టికాహారము అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రాంత పాఠశాలలకు దీటుగా విద్యనందిస్తున్నాం

**పెద్దవూర ఫిబ్రవరి 21 ప్రభాత వార్త**

పట్టణ ప్రాంత పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తున్నామని డి వై మెర్సీ పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ రేవ ఫాదర్ ఆంథో నీయర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని తుమ్మచెట్టు ఎక్స్ రోడ్డు వద్ద ఉన్న డివైన్ మెర్సీ పాఠశాలలో 15వ వార్షికోత్సవ వేడుకలను పాఠశాల కరస్పాండెంట్!!ప్రిన్సిపాల్ రెవ.ఫాదర్ ఆంథోనియర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రేవ.డాక్టర్ మ్యాథ్యూ కాల్లికట్ సుపీరియర్ జనరల్ ఆఫ్ హెచ్.జి.ఎన్,రేవ.ఫాదర్ హేర్మన్స్ రాజ్ ప్రొవిన్షియల్ సుపీరియర్ ఆఫ్ అపోస్తల్స్ ప్రావిన్స్(హెచ్.జి.ఎన్) ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. గత 15 సంవత్సరాలుగా డివైన్ మెర్సీ పాఠశాల దినదినాభివృద్ధి చెందుతూ విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించడంలో పురోగతిని సాధిస్తున్నామని అన్నారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని అన్నారు. విద్యార్థుల క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలని సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు ఇతర అన్ని రంగాల్లో తీర్చిదిద్ది వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు కృషి చేయడం అభినందనీయమని అన్నారు.పదో తరగతి విద్యార్థులు సమయపాలనతో చదువుతూ మంచి



ఉత్తీర్ణత శాతం సాధించాలన్నారు. విద్యార్థులకు చదువు ప్రాముఖ్యత చదువు యొక్క ఆవశ్యకతను మంచిగా చదువుకొని ఉన్నత రంగాలలో రాణించాలని అన్నారు.ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఉన్నత ఉద్యోగ స్థాయిలో డాక్టర్లుగా, ఉపాధ్యాయులుగా,ఐఐటి కాలేజీలలో,ఉన్నత చదువులు చదువుకొని మంచి రంగాలలో రాణించాలని వారు తెలిపారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ సందర్శకులను ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో వివిధ ఫాదర్లు,ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పారదర్శకంగా చేపట్టాలి

**త్రిపురారం, ఫిబ్రవరి 21. ప్రభాతవార్త:.**

గ్రామాలలో కూలీల వలసల నియంత్రణతో పాటు వనరుల కల్పనకు ఉద్దేశించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఎలాంటి అవకాశాలు పొరపాట్లు జరగకుండా ప్రభుత్వ మార్గ నిర్దేశాలమేరకు పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎడవెల్లి శేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో 20242025 ఆర్థిక సంవత్సరానికి గాను సుమారు రూ 4.28 ల తో చేపట్టిన 348 పనులకు నిర్వహించిన ప్రజావేదిక ( ఓపెన్ ఫోరం) స్థానిక రైతు వేదికలో ఎంపీడీవో కున్ రెడ్డి విజయకుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని 32 గ్రామపంచాయతీలలో 01/4/2024నుండి 31/3/2025 వరకు కూలీలతో చేపట్టిన వివిధ రకాల పనులను ఈనెల 8 నుండి 20 వరకు ఎస్ ఆర్ పి శ్రీకాంత్ ఆధ్వర్యంలోని సామాజిక తనిఖీ బృందాలు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి గ్రామ సభలు నిర్వహించారు. వాటిపై నిర్వహించిన మండల స్థాయి ప్రజావేదికలో సామాజిక తనిఖీలు గుర్తించిన పలు అంశాలలో అప్పలమ్మ గూడెం గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలకు సాఫ్ట్ వేర్ మార్గంలో జాబ్ కార్డు పోయాయని వాటిని పునరుద్ధరించాలని, అదేవిధంగా పెద్దదేవులపల్లి గ్రామంలో ఉపాధి పనికి పోకుండా కూలి డబ్బులు పడ్డాయని, స్థానిక క్షేత్ర సహాయకులు కొత్త జాబ్



కార్డుకు డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు వచ్చిన ఆరోపణలతో పాటు మండల స్థాయిలో వివిధ అంశాలలో గుర్తించిన లోపాలలో 60 వేల రూపాయల రికవరీ, 20వేల రూపాయల పెనాల్టీ, కొలతల వ్యత్యాసం తదిత అంశాలలో 98 వేల రూపాయలకు సంబంధించిన పొరపాటు జరిగాయని గుర్తించినట్లు తెలిపారు. ఇలాంటి స్వల్ప పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఉపాధి హామీ పథకాన్ని అర్హులైన కూలీలకు చేరువచేసి నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. ఉపాధి పనులు జరిగేటప్పుడుపని ప్రదేశాలను స్థానిక అధికారులు క్షేత్రస్థాయిలో విధిగా పరిశీలించాలన్నారు. ఉపాధి హామీ పనులలో ఆస్తులు, వనరుల సృష్టికి ప్రాధాన్య త నిచ్చే పనులను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబర్స్మెంట్ మహమ్మద్ ఘో రీ, జిల్లా విజిలెన్స్ అధికారి చకిలం వేణుగోపాల్, క్వాలిటీ కంట్రోల్ అధికారి గసియుద్దీన్, క్లస్టర్ ఏపీ డి బాలకృష్ణ, ఏపీవో శ్యామల, ఈసీ శంకర్, డి ఆర్ పి లు, పంచాయతీ కార్యదర్శులు, సాంకేతిక, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మానవాళికి కమ్యూనిజమే మార్గం

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21:**



ప్రపంచ మానవాళికి కమ్యూనిజమే మార్గమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీ నారాయణ అన్నారు. శనివారం హాలియాలోని సుందరయ్య భవన్లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను అధ్యక్షన రెడ్ బుక్ డే ను ఘనంగా నిర్వహించారు. రెడ్ బుక్ డే సందర్భంగా బరితెగించిన అమెరికన్ సామ్రాజ్యవాదం అనే బుక్ ను సాగర్ నియోజకవర్గం సాయి ముఖ్య కార్యకర్తలు అధ్యయనం చేశారు. అనంతరం లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ సామాజిక మార్పు, మానవ హక్కులు మరియు సమానత్వం కోసం రాసిన గొప్ప పుస్తకాలను గౌరవించుకోవడానికి ఈ రోజును కేటాయించారని అన్నారు.1848 ఫిబ్రవరి 21న కార్ల్ మార్క్స్ మరియు ఫ్రెడరిక్ ఏంగెల్స్ రాసిన "కమ్యూనిస్ట్ మేనిఫెస్టో" మొదటిసారిగా ప్రచురించబడి ఈ పుస్తకం ప్రపంచ చరిత్రను, రాజకీయాలను మరియు సామాజిక ఆలోచనా దృక్పథాన్ని విప్లవాత్మకంగా మార్చివేసిందనీ అన్నారు. ఆ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని ఈ రోజును నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అభ్యుదయ రచయితలు, మేధావుల మీద దాడులు పెరుగుతున్న తరుణంలో,అంటే ప్రజాస్వామ్య విలువల కోసం, అణచివేతకు వ్యతిరేకంగా, శ్రామిక వర్గాల హక్కుల కోసం రాసిన సాహిత్యానికి ప్రాచుర్యం కల్పించడం. స్వేచ్ఛా ఆలోచనలను మరియు పుస్తకాలను కాపాడుకోవాలనే ఉద్దేశంతో ఈ దినోత్సవం పుట్టిందని,ఖిరెడ్ బుక్ఖి అంటే కేవలం కమ్యూనిస్ట్ పుస్తకాలు అని మాత్రమే కాదు అని సామాజిక న్యాయం, సమానత్వం, అణచివేతకు వ్యతిరేకంగా పోరాటం, మరియు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే ఏ అభ్యుదయ పుస్తకాన్నైనా ఖిరెడ్ బుక్ఖిగా పరిగణించాలని అన్నారు. అభ్యుదయ విప్లవ భావాలు అభివృద్ధి చేసే లక్ష ్యంతో కుల, మత, వర్గ విభేదాలకు వ్యతిరేకంగా పోరాడిన మేధావుల రచనలను నేటి తరానికి పరిచయం చేయాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా అమెరికా తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ తమ ఆయుధాలను అమ్ముకోవడానికి దేశాల మధ్యన యుద్ధాలు సృష్టిస్తుందని ఆరోపించారు. యుద్ధం వద్దు శాంతి ముద్దు అనే నినాదంతో ప్రపంచవ్యాప్తంగా మానవాళిని ఏకం చేయాల్సిన కర్తవ్యం మనపై ఉందని అన్నారు. అమెరికా సామ్రాజ్యవాద యుద్ధోన్మాద విధానాలకు వ్యతిరేకంగా భారత ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. సుంకాలను పెంచుతూ దేశాలను భయభ్రాంతులకు గురి చేస్తున్న అమెరికా సామ్రాజ్యవాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజలలో చైతన్యం తీసుకరావలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శులు దైద శ్రీను, అవుత సైదులు, దుబ్బ రామచంద్రయ్య, జటావత్ రవి నాయక్, మండల కమిటీ సభ్యులు కోమాండ్ల గురువయ్య, ఎస్ కే బషీర్, కత్తి శ్రీనివాస్ రెడ్డి, ఆకారపు నరేష్, పల్లపు ఇదయ్య,కోరే రమేష్, దొంతాల నాగార్జున, దొరేపల్లి మల్లయ్య, ముత్యాల కేశవులు, పొదిల వెంకన్న, వెంపటి మహేష్, జానీ, రామకృష్ణ, అన్నేపాక శ్రీను, వర్షిత్ తదితరులు పాల్గొన్నారు.




## టెక్నాలజీ ఆవిష్కరణలో దేశానికి తెలంగాణ ఆదర్శం



**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త):**

దేశంలో సాంకేతిక రంగంలో ఏర్పడుతున్న భారీ మార్పులకు తెలంగాణే దిశా నిర్దేశం చేస్తున్నదని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి పేర్కొన్నారు. ప్రపంచం సాంకేతిక విప్లవం దిశగా పయనిస్తున్న సమయంలో, భారత్లో టెక్నాలజీ, డిజిటల్ ఆవిష్కరణలు, విద్యుత్ వాహనాలు, నూతన సంస్థల పెరుగుదలలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రగతిశీల విధానాలు రాష్ట్రాన్ని దేశ సాంకేతిక భవిష్యత్తు కేంద్రంగా మార్చుతున్నాయని చెప్పారు. విద్యుత్ వాహనాల ప్రోత్సాహం, పెట్టుబడుల ఆకర్షణ, డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు, పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు సృష్టించబడుతున్నాయని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి పట్ల ప్రభుత్వం సమాన దృష్టి పెట్టడం వల్ల తెలంగాణ దేశంలోనే అత్యంత ప్రగతిశీల రాష్ట్రంగా ఎదుగుతోందని డా. రేఖ వివరించారు. ఫైన్ రైస్, ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల వంటి కార్యక్రమాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచుతున్నాయని తెలిపారు. టెక్నాలజీ-పరిశ్రమలు, సంక్షేమం-అభివృద్ధి కలసి సాగుతున్నందున రానున్న రోజుల్లో తెలంగాణ దేశ సాంకేతిక విప్లవానికి నాయకత్వం వహించే రాష్ట్రంగా నిలవడం ఖాయమని ఆమె అభిప్రాయపడ్డారు.

## బుద్ధునితో నా ప్రయాణం నాటకాన్ని విజయవంతం చేయాలి

డా. మువ్వా రామారావు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



మార్చి 3న, సాయంత్రం ఐదు గంటలకు పట్టణంలో కళాభారతిలో జరిగే బుద్ధునితో నా ప్రయాణం నాటకాన్ని పరిసర ప్రజలంతా హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు డాక్టర్ మువ్వా రామారావు, డాక్టర్ జాడి రాజులు అన్నారు. శనివారం స్థానిక మిర్యాలగూడ లోని కళాభారతి వద్ద పోస్టర్ కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుద్ధుని శాంతి మార్గాన్ని స్వీకరించిన అంబేద్కర్ గురించి అద్భుతంగా అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారు ప్రదర్శించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని పరిసర ప్రాంత ప్రజలు ఉచితంగా ఉపయోగించుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో కస్తూరి ప్రభాకర్,కందుకూరి సుదర్శన్, వెంకటేష్, లక్ష ్మణ్,వినయ్ కుమార్, రామయ్య తాళ్లపల్లి రాములు, సుదర్శన్ రెడ్డి, జయరాజు, బి నరేష్ పున్న రాములు, మారం శ్రీనివాస్, పరిమితి రామావతారం, శ్రీరాములు గౌడ్, గుడిపాటి వెంకటేశ్వర్లు, దారం మల్లేష్ యాదవ్, బిక్షమయ్య, కోడిరెక్క సురేష్,కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు

# గృహలక్ష్మి ఇంటి నిర్మాణానికి అడ్డంకులు - కుటుంబంపై దాడులు



**మర్రిగూడ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

మండల పరిధిలో గృహలక్ష్మి పథకం కింద మంజూరైన ఇంటి నిర్మాణం నిలిచిపోవడంతో బాధిత కుటుంబం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రభుత్వం అనుమతించిన ఇంటి నిర్మాణాన్ని పక్కింటివారు కావాలనే అడ్డుకుంటూ దాడులు, బెదిరింపులకు పాల్పడుతున్నారని బాధితుడు ఈద కాశి రేణుక ఆరోపించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గృహలక్ష్మి పథకం కింద ఈద రేణుకకి ఇల్లు మంజూరైంది. పాత ఇంటిని తొలగించి కొత్త ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించినప్పటి నుంచి పక్కింటి వారు తరచూ అడ్డంకులు సృష్టిస్తున్నారని తెలిపారు.

**గ్రామ పెద్దల ఒప్పందం కూడా లెక్క చేయరా?.**

బాధితుడి వివరాల ప్రకారం, పక్కింటివారు ఈద రాములు (తండ్రి నరసింహ), అతని భార్య ఈద వెంకటమ్మతో పాటు ఇతర బంధువులు నిర్మాణ పనులను అడ్డుకుంటున్నారు. గ్రామ పెద్దల సమక్షంలో గోడ నిర్మాణంపై రాతపూర్వక ఒప్పందం జరిగినప్పటికీ, మెట్లు, గోడ, సెంట్రింగ్ పనుల దశలో అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ పనివారిని వెనక్కి పంపిస్తున్నారని ఆరోపించారు. దాడులు, ఆరోగ్య సమస్యలు ఒక సందర్భంలో లాఠీలతో దాడి చేసి గాయపరిచారని, నిరంతర మానసిక ఒత్తిడితో మూడు నెలల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిందని ఈద కాశి, రేణుక వెల్లడించారు. ప్రస్తుతం ఎడమ చేయి, కాలు సరిగా పనిచేయడం లేదని, ఆసుపత్రి ఖర్చులకు ఇంటి నిర్మాణ నిధులన్నీ వెచ్చించాల్సి వచ్చిందని వాపోయారు.

**పెట్రోల్‌తో బెదిరింపులు?**

ఇటీవల సెంట్రింగ్ పనుల సమయంలో "పెట్రోల్ పోసి కాల్చేస్తాం", "నీ భార్యను, నిన్ను చంపేస్తాం" అంటూ బహిరంగంగా బెదిరింపులు చేశారని తెలిపారు. 100కు కాల్ చేయడంతో పోలీసులు ఘటన స్థలానికి వచ్చినప్పటికీ శాశ్వత పరిష్కారం కాలేదని చెప్పారు. తప్పుడు ప్రచారం, కేసుల బెదిరింపులు తన భార్యపై అక్రమ సంబంధాలంటూ తప్పుడు ప్రచారం చేయడం, ఫోన్ కాల్స్ ద్వారా బెదిరించడం, తప్పుడు కేసులు పెట్టేందుకు ప్రయత్నించడం జరుగుతోందని ఈద కాశి తెలిపారు. తమ కుటుంబానికి ఏమైనా ప్రాణహాని జరిగితే దానికి ప్రత్యర్థులే బాధ్యులని స్పష్టం చేశారు. అధికారుల జోక్యం కోరుతూ ఈ ఘటనపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకుని కుటుంబానికి రక్షణ కల్పించాలని పోలీసు అధికారులను, జిల్లా యంత్రాంగాన్ని కోరారు. న్యాయం చేయాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని వేడుకున్నారు. స్థానిక ప్రజలు గృహలక్ష్మి లబ్ధిదారులకు రక్షణ కల్పించాలని, గ్రామాల్లో శాంతి భద్రతలు కాపాడాలని అధికారులను కోరుతున్నారు.

# జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు 171 సైకిళ్లను పంపిణీ

**చండూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**

చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "మనబడి మన చేయూత" కార్యక్రమానికి భారీ స్పందన వచ్చింది. చండూరు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల పూర్వ విద్యార్థి మారం గోపాలరెడ్డి తెలంగాణ కెనరా రెబకో మ్యూచువల్ ఫండ్ జోనల్ సేల్స్ హెడ్‌గా విధులు నిర్వహిస్తూ తాను చదువుకున్న పాఠశాల విద్యార్థులకు 171సైకిళ్ళను శనివారం అందించారు. వీటి విలువ సుమారు 13 లక్షల వరకు ఉంటుంది. ఇతను చండూరు మండలం గుండ్రపల్లినివాసి కావడం విశేషం. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.కోటీశ్వర్‌రెడ్డి అధ్యక్షతన పాఠశాల ఉపాధ్యాయులు కలిసి మారం గోపాల్‌రెడ్డి, కెనరా బ్యాంక్ సేల్స్ మేనేజర్ శశిధర్‌రాజులకు ఘనంగా





సన్మానం చేశారు. శాలువా, మెమెంటోలతో సత్కరించి, అభినందన పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మారం గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తాను చిన్నతనంలో ఈ పాఠశాలకు సైకిల్‌పై వచ్చి చదువుకున్నానని, ప్రక్క గ్రామాల నుండి బడికి రావడానికి విద్యార్థికి సైకిల్ ఎంతో అవసరమని అందుకే తాను విద్యార్థులకు సైకిల్ అందజేస్తున్నానని చెప్పారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదిగి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల రుణం తీర్చుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విజ్ఞానవంతులైన బోధన సిబ్బంది ఉంటుందని, ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్‌స్థాయి విజ్ఞానం అందిస్తున్నారని కెనరాబ్యాంకు సేల్స్ మేనేజర్ శశిధర్‌రాజు అన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు అతిథుల చేతులమీదుగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి.సైదులు. మద్దోజు సుధీర్ బాబు. కళ్లెం వెంకటరెడ్డి. పాఠశాల పూర్వ విద్యార్థులు దోటి వెంకటేశం, డాక్టర్ ఇడుకోజు శ్రీనివాసచారి, అంజిబాబు, పాంపాటి శ్రీను, వేణు, గుండ్రపల్లి గామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న చైతన్య సాంస్కృతిక వేదిక శిక్షణ శిబిరాలు

**చండూరురూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**

చండూరు మండలంలో గల ఉడతలపల్లి గ్రామంలో చైతన్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణశిబిరాలు ఉడతలపల్లి గ్రామంలో కొనసాగుతున్నాయి. గ్రామ యువతకు సామాజిక అంశాలపై చైతన్యం కల్పించే లక్ష్యంతో పాటలు, నాటికలు, డప్పు ప్రదర్శనలపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా వేదిక అధ్యక్షులు పాలడుగు అంజి మాట్లాడుతూ విద్య, వైద్యం, ఓటుహక్కు ప్రాముఖ్యత, మహిళలపై జరుగుతున్న అత్యాచారాల నివారణ, మద్యం దుష్ప్రభావాలపై



కళారూపాలద్వారా ప్రజల్లో అవగాహన పెంచుతున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాలను విస్తరించి గ్రామ గ్రామాన చైతన్య సదస్సులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర సహకారదర్శి బుడిగెపాక జగన్ హాజరై మాట్లాడుతూ సమాజ మార్పుకు సాంస్కృతిక ఉద్యమాలపాత్ర ఎంతో ముఖ్యమని, యువత కళారంగంలో చురుకుగా పాల్గొని ప్రజా సమస్యలపై స్వరం వినిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైతన్య సాంస్కృతిక వేదిక ప్రధాన ఈ కార్యదర్శి కందుకూరు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు దివ్య, రాజీవ్ సీత, ఎల్లేష్, చింటూ, కోశాధికారి కొప్పు సంజీవ, కాటేపాక శంకర్, మనసుపాట మహేష్, డప్పు రమేష్, సింగపంగ నరసింహ, రాజు, ఎర్ర సాయి, తదితర సభ్యులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు శిబిరాలకు హాజరై కార్యక్రమానికి మద్దతు తెలుపుతున్నారు.

# దోమల నివారణకు చర్యలు ప్రారంభం

**చండూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీలో దోమల బెడదను అరికట్టేందుకు మున్సిపల్ నూతన కార్యవర్గం చర్యలు చేపట్టింది. అన్ని వార్డులలో దోమలమందు పిచికారి చేయడానికి నిర్ణయించి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ అన్ని వార్డులలో ప్రజలు మురుగు కాలువలను సక్రమంగా వినియోగించుకోవాలని, ఖాళీ స్థలాలలో పిచ్చి మొక్కలు పెరగకుండా జాగ్రత్త తీసుకోవాలని, చెత్త పేరుకుపోకుండా చూసుకోవాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత దోమల నివారణకు దోహదపడుతుందని అన్నారు. ప్రజలు గృహాలలో ఉన్న నీటినిల్వలను పూల కుండీలు, నీటిపాత్రలు, చెట్లఆకులు, కిటికీల సన్‌షేడ్‌లు, కూలర్లలో నిల్వ ఉన్న నీళ్లు తీసి వేస్తూ నిత్యం శుభ్రంగా ఉంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోడి సుష్మ వెంకన్న, తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, జిల్లా ధనమ్మ శ్రీనివాసులు, సాయిరాం, అరవింద రెడ్డి, పాల్గొన్నారు.

## మునుగోడు వార్త



# కోతుల పారద్రోలేందుకు ఎలుగుబంటి అవతారం.. రాంరెడ్డిపల్లి సర్పంచ్ వినూత్న ప్రయోగం



**మర్రిగూడ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

రాంరెడ్డిపల్లి గ్రామంలో కోతుల బెడద నుండి ఉపశమనం పొందేందుకు గ్రామ సర్పంచ్ లపంగి నర్సింహా వినూత్న నిర్ణయం తీసుకున్నారు. గ్రామంలో కోతుల అల్లరి మితిమీరిపోవడంతో వాటిని భయపెట్టి పారద్రోలేందుకు ఆయన ఎలుగుబంటి వేషధారణలో గ్రామ వీధుల్లో సంచరించారు. గత కొంతకాలంగా రాంరెడ్డిపల్లిలో కోతుల గుంపులు ఇళ్లపైకి ఎక్కి ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడం, చిన్నపిల్లలు మరియు వృద్ధులను భయపెట్టడం వంటి ఘటనలు పెరుగుతున్నాయి. గ్రామస్థులు పలు మార్లు ప్రయత్నాలు చేసినప్పటికీ కోతులు గ్రామాన్ని వదిలి వెళ్లకపోవడంతో, సర్పంచ్ లపంగి నర్సింహా ఈ వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. ఎలుగుబంటి రూపంలో గ్రామంలో సంచరించడంతో కోతులు భయపడి చెట్ల వైపు పరుగులు తీశాయని గ్రామస్థులు తెలిపారు. ఈ చర్యతో కొంతవరకు ఉపశమనం లభించిందని వారు పేర్కొన్నారు. గ్రామ సమస్యలను పరిష్కరించడంలో సర్పంచ్ తీసుకున్న ఈ సృజనాత్మక నిర్ణయాన్ని గ్రామస్థులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నక్క వెంకటయ్య, కదారి ఎర్రయ్య, బలుసుల మల్లయ్య, కారింగు సాంబయ్య, ఎడ్ల యాదయ్య, ఏపూరు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**చండూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**

నేటినుండి చండూరులో జాతర ప్రారంభం కానుంది. శ్రీ మార్కండేశ్వరస్వామి దేవాలయములో ఉదయం విఘ్నేశ్వర పూజ, స్వస్తివాచనము, అంకురార్పణ, మంటపారాధన, అగ్ని ప్రతిష్ట, ధ్వజారోహణలతో శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవాలు(జాతర) ప్రారంభం కానున్నాయి. అనంతరం 50జతల ఎద్దుల శకటముపై చేనేత మగ్గమును ఏర్పాటుచేసి, శ్రీ స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను నేస్తారు. ఈ సందర్భంగా ఊరేగింపు నిర్వహిస్తారు. సాయంత్రం హోమము, బలిహరణ, భేరిపూజలు జరుగుతాయని, రాత్రి 8గంటలకు ఎదుర్కోలు ఉత్సవం, దేవాలయముందు రకరకాల పూలతో, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించిన కళ్యాణ మండపంలో శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవము జరుపబడుతుందని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. 24 మంగళవారం గాయత్రీ యజ్ఞం, అన్న ప్రసాద వితరణ, 25 బుధవారం కళ్యాణమహోత్సవం, 26 గురువారం అగ్నిగుండాలి నిర్వహిస్తారు.

# భాషల మనుగడే జాతుల మనుగడ

## డా.బెల్లి. యాదయ్య

**నకిరేకల్. ప్రభాతవార్త. డిసెంబర్. 21**

శనివారం నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా తెలుగు ఇంగ్లీషు విభాగాలు సంయుక్తంగా నిర్వహించిన విద్యార్థి గోష్టి కి అధ్యక్షత వహించి ప్రధానాచార్యులు మాట్లాడుతూ ఆధిపత్య భాషల తాకిడికి ఆదివాసీ భాషలకు ప్రాంతీయ భాషలకు ప్రమాదం పొంచి ఉందని,భాషల మనుగడతోనే జాతుల మనగడ ముడివడి ఉందని,భాషలు అంతరిస్తే భూగోళం మీద వందలాది జాతులు అంతరిస్తాయని, ప్రజలు ప్రభుత్వాలు సమిష్టిగా మాతృభాషాభివృద్ధికి విధానపరంగా కృషిచేయాల్సి ఉంది . భాషను కేవల ముఖధ్వనులుగా చూడకుండా భావప్రకటనకు,



సమాచార వ్యాప్తికి, సంస్కృతి పరిరక్షణకు, సృజానాత్మక రచనలకు, మేధో అవసరాలకు మానవ జీవితంలో ప్రముఖ పాత్రవహించే సాధనంగా చూడాల్సి ఉందని,భాషావిశిష్టతను ప్రోక్తల సంఖ్యను బట్టి కాకుండా భాషలోని సాహిత్యం,వైవిధ్యాన్ని బట్టి నిర్ణయించాలని, వ్యక్తికి భాషలెన్ని తెలిసినా మాతృభాషలో నేర్చుకున్నదే అర్థవంతంగా గుర్తుంటుందని, విద్యార్థులు తెలుగు భాష ప ట్లప్రత్యేక శ్రద్ధకనబరచాలని, ఇతర దేశాల నాగరికత సంస్కృతులను లోతుగా తెలిసుకునేందుకు తమ పరిసరాల్లోని ఇతర భాషలనూ నేర్చుకోవాలని డా.బెల్లి యాదయ్య అన్నారు. అనంతరం మాతృభాషలా ఉన్నతెంపై విద్యార్థులు సమర్పించిన ఉత్తమ గోస్ట్ పత్రాలకు గాను ఆరుగురికి కీ. శే. బెల్లి సాయిలు స్మాల్ కు ప్రతిభ పారి తోషికాన్ని ప్రధాన చారుల విద్యార్థులకు అందించారు కార్యక్రమానికి ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా.ఎం.శ్రీనివాసాచారి సంధానకర్తగా వ్యవహరించగా వైస్ ప్రిన్సిపాల్ నాగు, అధ్యాపకులు, ప్రవీణ్ రెడ్డి,శ్రీనివాస్,హరిత, మధుసూదన్ రెడ్డి, డా.శంకర్, నర్సింహాచారి, శివశంకర్, రవీందర్,ఉపేందర్ ,సుభాషిణి,కార్యాలయ సిబ్బంది వెంకన్న , సుదర్శన్, కార్తీక్ విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.




# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## సీనియర్ సివిల్ జడ్జి మంజుల సూర్యవర్

**కట్టంగూర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త,**

చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని నకిరేకల్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీస్ చైర్మన్ మంజుల సూర్యవర్ పేర్కొన్నారు. ఈమేరకు శనివారం ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం, అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం, తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కట్టంగూరులో మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో చట్ట అవగాహన – న్యాయ సాక్షరత శిబిరంలో జడ్జి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యా యులను ఉద్దేశించి మాట్లాడుతూ నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యలు అమలులో ఉన్న చట్టాలు, న్యాయపరమైన హక్కుల గురించి అవగాహన కలిగిస్తూ ప్రసంగించారు. సమాజంలో ప్రతి



పౌరుడికి సమాన న్యాయం అందడం రాజ్యాంగ హామీ అని, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఉచిత న్యాయ సహాయం అందించడం న్యాయ సేవా సంస్థల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. కోర్టు వివాదాల పరిష్కారంలో న్యాయవాదిని నియమించుకోలేని వారికి ఉచితంగా న్యాయవాదిని అందించి న్యాయపరమైన సహాయం చేస్తున్నామని ఈ సందర్భంగా వివరించారు. కక్షిదారుల మధ్య తగాదాలను సఖ్యతతో పరిష్కరించే లోక్ అదాలత్ వంటి ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానాల ప్రాముఖ్యతను వివరించారు. మైనర్ బాలురు వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. విద్యార్థులు చెడు అలవాట్లు, వ్యసనాలకు దూరంగా ఉండి, సమయపాలనతో కష్టపడి చదవాలని, కష్టంతో కాకుండా ఇష్టంతో అభ్యసించిన విద్య జీవితాంతం నిలిచిపోతుందని తెలిపారు. భవిష్యత్తులో బాధ్యత గల పౌరులుగా ఎదిగి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. మాతృభాష మన ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొంటూ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులచే నిర్వహించిన కవిత, పద్య పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు సభను అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్, మండల విద్యాధికారి అంబటి అంజయ్య, కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్, ఉపసర్పంచ్ గుండు రాంబాబు గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ దోరేపల్లి పద్మావతి, హైకోర్టు న్యాయవాది డాక్టర్ శేరి ఛత్రపతి, న్యాయవాదులు ఎ.వీరస్వామి, వి.వెంకన్న, ఉపాధ్యాయులు కొంక ఆంథోనీ, మహమ్మద్ అబ్దుల్ గఫూర్, చిన్ని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చక్కని సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలి



**చిట్యాల, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

చక్కని సమాజాన్ని నిర్మించడం కోసం ఉపాధ్యాయులు విద్యార్థులలో సృజనాత్మక శక్తిని పెంపొందించాలని చిట్యాల మున్సిపల్ చైర్ పర్సన్ పందిరి గీతా రమేష్ అన్నారు. స్థానిక ఆక్స్ఫర్డ్ పాఠశాలలో శనివారం నిర్వహించిన ఖీఆహార వంటలఖీ పోటీలలో విజేతలకు బహుమతులను పంపిణీ చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ విద్యార్థికి విద్య ఎంత అవసరమో వారిలో ఉన్న ఇతర నైపుణ్యాలను వెలికితీయడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. ఆటలు, పాటలు, కళలు, సాంఘిక బాధ్యతలు తదితర అంశాలపై వారికి తగిన విధంగా శిక్షణ ఇవ్వాలని ఆమె సూచించారు. చిన్నతనం నుండే పిల్లల్లో క్రమశిక్షణ అలవర్చడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలని అన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం కారణంగా విద్యార్థులు చెడు దారులు చూడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు కౌన్సిలర్ లతా రాజేష్, పాఠశాల వ్యవహర్త పెద్ది నరేందర్, సిబ్బంది నమ్ముల ఆనందకుమార్, పెద్ద పద్మ, షేక్ షమీం ,ధనలక్ష్మి, ఎం ధనలక్ష్మి, పి రమాదేవి, ఎన్ మాధవి, జుబేదా, ఎస్ జ్యోతి, కే మోనిక, ఆసియా, సంపూర్ణ, ఎన్ లింగస్వామి, ఎస్ కీర్తి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేష్ గౌడ్ కి నివాళులర్పించి ఎమ్మెల్యే



**నకిరేకల్. ప్రభాతవార్త. ఫిబ్రవరి 21**

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డు కు చెందిన కొండ వెంకటేశం అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహాన్ని పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రజిత శ్రీనివాస్ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండ వెంకన్న గౌడ్ కౌన్సిలర్ లక్ష్మణ్ కొండ జానయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాతృభాష దినోత్సవం

**కట్టంగూర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త,**

అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని మండల వ్యాప్తంగా అన్ని ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్ యందు మాతృభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని తెలుగు ఉపాధ్యాయులు మహమ్మద్ అబ్దుల్ గఫూర్, చిన్ని శ్రీనివాస్ లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులలో భాషాపట్ల ప్రేమ, సృజనాత్మకతను పెంపొందించేందుకు వ్యాసరచన, చిత్రలేఖనం, కవితా పఠనం, దేశభక్తి పాటల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కట్టంగూర్



సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్ చేతుల మీదుగా బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అంబటి అంజయ్య, ఉప సర్పంచ్ గుండు రాంబాబుగౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ దోరేపల్లి పద్మావతి, వార్డు సభ్యులు ఐతగోని సైదమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మా పూర్వీకుల సమాధులను కాపాడండి..

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 21**

మా పూర్వీకుల సమాధులను కాపాడండి అంటూ మొరపెట్టుకుంటున్నారు నార్కట్పల్లి గ్రామ వాస్తవ్యులు. నార్కెట్పల్లి గ్రామ పరిధిలోని కుంచలాయిగుట్ట వద్ద ఉన్న తమ పూర్వీకుల సమాధులను క్రైస్తవులు ధ్వంసం చేసి తొలగించి ఇతర నిర్మాణాలు చేపడుతున్నారంటూ బుడబుక్కల కులాలకు చెందినవారు తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ అధికారులకు వినతి పత్రాలను అందజేశారు. వారం రోజుల క్రితం పాస్టర్ జయరాజు మృతిచెందారు. ఆయన కుటుంబ సభ్యులు నార్కట్పల్లి శివారులో గల కుంచలాయగుట్ట సమీపంలో వాకిటి హనుమంతు, వాకిటి పూలమ్మ, వాకిటి ఆరోగ్య లకు చెందిన సమాధులను ధ్వంసం చేసి తొలగించి చుట్టు ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టారు.దీనిపై వారి కుటుంబ సభ్యులను నిలదీయగా బుడబుక్కల కులాల వారిపై దాడి చేసేందుకు యత్నించారు. ఇక్కడ నిర్మాణాలు చేపట్టేందుకు గ్రామపంచాయతీ అనుమతులు ఉన్నాయంటూ, మమ్మల్ని ఏమీ చేయలేరు అంటూ దురుసుగా వ్యవహరించారని ఆరోపించారు. అడిగే వారు లేరని క్రైస్తవులు ఇష్టా రీతిన ఉన్న సమాధులను తొలగించి కొత్త నిర్మాణాలు చేపట్టడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ తమ పూర్వీకుల సమాధులను తొలగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ నార్కెట్పల్లి తాసిల్దార్, ఎస్సై, గ్రామపంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రాలను అందజేశారు. తమకు న్యాయం చేయకపోతే జిల్లా కలెక్టర్ ను ఆశ్రయిస్తామని,తీవ్రమైన ఆందోళనలు కూడా చేపడతామని



ఈ సందర్భంగా వారు అన్నారు. తమకు న్యాయం చేయాలని అక్రమ నిర్మాణాలను అరికట్టాలని కోరుతూ నరసింహ, సింహాద్రి,రంజిత్, కార్తీక్, ఉప్పలమ్మ,లక్ష్మయ్య, శంకర్,నందిని,యశోద, లింగమ్మ,రాజమ్మ,మంగమ్మ, యాదమ్మ,నాగోజి, తదితరులు వినతి పత్రాలను అధికారులకు అందజేశారు.

# తెలుగు భాషను ఎవరూ చంపలేరు

### ప్రముఖ కవి, విమర్శకులు డాక్టర్ పగడాల నాగేందర్



**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** ప్రజల రక్తంలో నాటుకుపోయిన తెలుగు భాషను ఎవరూ చంపివేయలేరని ప్రముఖ కవి, విమర్శకులు డా. పగడాల నాగేందర్ అన్నారు. శనివారం నాగార్జున ప్రభుత్వ కళాశాల, తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగేందర్ మాట్లాడుతూ.. మనిషికి కలలు ఎవరి మాతృభాషలో వారికి వస్తాయని అలాగే సృజన నైపుణ్యం కూడా అంతే సహజంగా అలవడుతుందని అన్నారు. విద్యార్థులు సృజన ప్రక్రియల్లో కృషి చేయాలని సూచించారు. వేమన, కాళోజి, శ్రీశ్రీ లాంటి కవులు తమ మాతృభాషలో కవిత్వం రాయడం వల్లనే ప్రజల హృదయాలను గెల్చుకోగలిగారని తెలిపారు. అమ్మ భాషను గౌరవిస్తే అమ్మను గౌరవించినట్లేనని అన్నారు. మన తెలంగాణ భాషకు జరిగిన అవమానాన్ని భరించలేకనే ఎన్నో ఏండ్లు పోరాడి స్వరాష్ట్రంలో ఆత్మగౌరవంతో బతుకుతున్నామని అన్నారు. భాష వల్లనే ప్రత్యేక రాష్ట్రన్ని సాధించుకున్నామని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మన భాషను విలన్లకు వాడేవారని, స్వరాష్ట్రంలో ఇప్పుడు హీరోలే తెలంగాణ భాష మాట్లాడు తున్నారని అన్నారు. ప్రపంచంలో అన్ని భాషలు గొప్పవేనని అన్నారు. చైనా, జర్మనీ, ఫ్రాన్స్ లాంటి దేశాల్లో మాతృభాషలో చదవడం వల్లనే వాళ్ళు నూతన ఆవిష్కరణలు చేయగలుగుతున్నారని అన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ కథా రచయిత, విమర్శకులు శీలం భద్రయ్య మాటా ్లడుతూ.. ఇప్పుడు మనిషికి మనిషికి పోటీ కాదని, మనిషికి యంత్రానికి పోటీ పెరిగిందని అన్నారు. కృత్రిమ మేధకు రకరకాల అనుభూతులు నేర్పి పూర్తిగా యంత్రం మీద ఆధారపడుతున్నారని అన్నారు. తమ మాతృ భాషను బతికించుకోవడానికి తూర్పు బెంగాల్లో కొంతమంది యువకులు ప్రాణాలర్పించారని వారి ప్రాణ త్యాగం వల్లనే యూనెస్కో 1999 లో ఫిబ్రవరి 21వ తేదీని అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవంగా ప్రకటించిందని అన్నారు. భాషను రక్షించుకుంటే ఒక జాతిని రక్షించు కున్నట్లేనని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్, తెలుగు విభాగం అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్, ఆంగ్ల విభాగం అధ్యక్షులు డా. వై. వి. ఆర్. ప్రసన్నకుమార్, తెలుగు అధ్యాపకులు డా. టి. సైదులు, ఎస్. ప్రభాకర్, డా. వాస భూపాల్, గోవర్ధనగిరి, అంజయ్య, లింగస్వామి, శ్రవణ్ కుమార్, వనజ, హిందీ అధ్యాపకులు నాజియా, ఉర్దూ అధ్యాపకులు నస్రీన్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ యువజన అధ్యక్షులుగా రెడ్డి కోటేశ్వరరావు నియామకం.



**దేవరకొండ, ఫిబ్రవరి 21, ప్రభాత వార్త :** దేవరకొండ పట్టణం రాంనగర్ 16వ వార్డుకు చెందిన రెడ్డి కోటేశ్వరరావు నియోజకవర్గ యువజన అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. నియామక ఉత్తర్వులు సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు,ఈయన పదవీకాలం ఇప్పటినుండి రెండు సంవత్స రాలకు గాను కొనసాగుతుందని తెలియజేశారు.ఈ సందర్భంగా రెడ్డి కోటేశ్వరరావు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలను అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు,నియోజకవర్గంలో గ్రామస్థాయి నుంచి మండల స్థాయి, నియోజకవర్గస్థాయి కమిటీలను నియామకం చేసి సంఘం యొక్క బలోపేతానికి, ఐక్యత కోసం , స్థానిక సంస్థల రిజర్వేషన్ కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.నా ఎన్నికకు సహకరించిన డాక్టర్ చోల్లేటి భాస్కరాచారి, వరికుప్పల శ్రీను ఆర్మీ , పెరికేటి శ్రీనివాస్ చారి , భీమగోని శివగౌడ్, పున్న వెంకటేష్ నేత , పున్న బిక్షమయ్యలకు మరియు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అనుమతి లేని చర్చి నిర్వహణపై చర్యలు తీసుకోవాలి

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 21**

నార్కెట్‌పల్లి పట్టణంలోని 13వ వార్డు రాఘవేంద్ర కాలనీలో అక్రమంగా నిర్వహిస్తున్న చర్చిని తొలగించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మెడబోయిన శ్రీనివాస్ శనివారం కాలనీ వాసులతో కలిసి నార్కట్పల్లి మండల డిప్యూటీ తహసీల్దారు మరియు పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాఘవేంద్ర కాలనీలో పాస్టర్ జయరాజు ఇంటి నిర్మాణం పేరుతో అనుమతి తీసుకుని, అనంతరం బయటి ప్రాంతాల నుంచి జనాలను తీసుకువచ్చి ప్రార్థనలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కాలనీలో క్రైస్తవులు ఎవరూ లేకపోయినా, మైకులు ఏర్పాటు చేసి పగలురాత్రి అనే తేడా లేకుండా ప్రార్థనలు నిర్వహించడం వల్ల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆరోపించారు. ఈ విషయంపై కాలనీ వాసులు పలుమార్లు సదరు పాస్టర్‌ను చర్చి తొలగించాలని కోరగా, గ్రామ శివారులో భూమి కొనుగోలు చేసి త్వరలో అక్కడికి మారుస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు. అయితే గత సోమవారం ఆయన అనారోగ్యంతో మృతి చెందారని తెలిపారు. కాలనీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, అక్కడ ఎటువంటి క్రైస్తవ కుటుంబాలు లేకపోవడంతో చర్చిని వెంటనే తొలగించాలని అధికారులు చర్యలు





తీసుకోవాలని వారు కోరారు. కొందరు రాజకీయ నాయకులు వారి స్వార్థం కోసం కాలనీవాసులను బలి చేస్తున్నా రని అధికారులు తీసుకోకపోతే ను కలిసి ఆందోళన చేపడుతామని అన్నారు ఇప్పటికైనా రాజకీయ నాయ కులు స్వలాభాల కోసం కాకుండా కాలనీవాసుల కొరకు హిందూ ధర్మ పరిరక్షణకు పాటు పడాలని కోరారు. ఈ కార్య క్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నోముల రాజు, వార్డు సభ్యులు వడ్డెగోని రామలింగం, పాలకూరి రమేష్, సీనియర్ నాయ కులు పాల్వాయి భాస్కర్ రావు, మాజీ వార్డు సభ్యుడు మట్టిపల్లి రాజు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సమాధి పేరు చెప్పి ప్రభుత్వ భూమిని అక్రమిస్తున్న క్రైస్తవ సంఘం

**నార్కట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 21**



సమాధి కోసం ఒక వర్గం వారు ప్రభుత్వ భూమిని ఆక్రమించి, కట్టడాలు ప్రారం భించడంతో గ్రామంలో వివాదం నెలకొ ంది. శనివారం నార్కట్ పల్లిలో కుంచ లాయ్. గుట్ట వద్ద ప్రభుత్వ స్థలం లో స మా కోసం భూమిని ఆక్రమించారు. ఇటీవల ఒక మతానికి చెందిన ఫాస్టర్ మృతి చెందడంతో అదే రోజు గ్రామం మధ్యలో ఉన్న చర్చిలో ఖననం చేస్తాం అంటే, గ్రామస్తులు గ్రామం మధ్యలో వద్దు అని అభ్యంతరం తెలియజేయ డంతో, పాస్టర్ మృత దేహాన్ని కుంచ లాయిగుట్ట వద్ద ప్రభుత్వ స్థలంలో ఖననం చేశారు. ఈ నేపథ్యంలో ఆస్థలం కుంచలయ్య గుట్ట వద్ద స్థల ఆక్రమణ నివాద స్థలం. ప్రక్కన సుమారు ఎకరం స్థలం ఆక్రమ ణతో పాటు, అప్పటికే అక్కడ ఉన్న ఇతర కులాల చెందిన సమాధులను కూల్చి వేసి, స్థల ఆక్రమణకు, ఒక మతం వారు ప్రయత్నిస్తున్నారు. దీంతో గ్రామస్తులు ఒక్క సమాధి మాత్రమే నిర్మించు. కోవాలని, ఎకరం స్థలం ఎలా ఆక్ర స్తారని, అభ్యంతరం వ్యక్తం చేయు మాకు గ్రామ ప్రజా ప్రతినిది, అధికా స్థలాన్ని చూపారని వారు తెలిపారు గ్రామస్తులు తెలియజేశారు. దీంతో స్థ ఆక్రమణ పై వివాదం నెలకొనడం పోలీసులు జోక్యం చేసుకోగా, గ్రామ చాయతీ వద్ద సమావేశం అనంతం పనులు చేపట్టాలని అనడంతో, వివారి నిలిచిపోయింది. కాగా నేడు శనివా కుంచలాయిగుట్ట వద్ద ఉన్న స్థలం మతం వారికి ఎలా కేటాయిస్తారు, విషయంపై గ్రామస్తులు, తీవ్ర అం శన, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**కట్టంగూర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త,** కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంపెల్లి సైదులు గౌడ్ సుజాత దంపతుల కుమార్తె వివాహానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా కట్టంగూర్ కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివాహా నికి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో కట్టంగూర్ గౌడ సంఘం అధ్యక్షులు కొంపెల్లి యాదయ్య గౌడ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, అయితగోని నర్సింహ్మా, పోగుల చంద్రయ్య గౌడ్, ఉప సర్పంచ్ గుండు రాంబాబు, బుచ్చాల వెంకన్న, గోశిక అంజన్ కుమార్, రెడ్డిపల్లి వీరస్వామి,కానుగు లింగయ్య, వార్డు సభ్యులు ఐతగోని సైదులుగౌడ్, కానుగు శ్రీను, బొమ్మగోని మహేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు మద్దెల గణేష్ ఉన్నారు.

## మార్చి చివరినాటికి ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేయాలి

### ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్.పి. రాజ్ కుమార్



కట్టంగూర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త, కట్టంగూర్ మండల కేంద్రంలో మంజూరై నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను శనివారం గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్పి రాజ్ కుమార్ సంద ర్శించారు. ఈ సందర్భంగా ఆయన నూతనంగా నిర్మి స్తున్న ఇళ్లని పరిశీలించి మాట్లాడుతూ మండల వ్యాప్తం గా 758 ఇండ్లు మంజూరు కాగా ఒక ఇల్లు పూర్తి అయిందని, 145 ఇల్లు బేస్మెంట్ లెవల్లో ఉన్నాయని, 107 ఇల్లు స్లాబ్ లెవల్ లో ఉన్నాయని, 437 ఇండ్లు గ్రౌండ్ లెవెల్లో ఉన్నట్టు వెల్లడించారు. మార్చి చివరి నాటికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసి విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఏ.ఈ అరుణ, పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్ తదితరులున్నారు.

## ఏకాభిప్రాయంతో ముందుకు సాగాలి

**బీబీనగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

:గ్రామ పంచాయితీల పాలకవర్గం ఎలాంటి విభేదాలు లేకుండా ఏకాభిప్రాయంతో ముందుకు సాగితేనే గ్రామాలు అభివృద్ధి దిశలో ఉంటాయని ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని 34 గ్రామపంచాయతీలో గాను మొదటి దశలో 11 గ్రామపంచాయతీలకు చెందిన 100 మంది సభ్యులకు 86 మంది హాజరు కాగా వారికి శిక్షణ తరగతులు నిర్వహించారు. రెండవ దశ శిక్షణ తరగతుల్లో 13 గ్రామ పంచాయతీల గాను100 వార్డు సభ్యులకు ఈనెల 23 నుండి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మొదటి దశ శిక్షణ తరగతులు పూర్తయిన సందర్భంగా వార్డు సభ్యులకు శిక్షణ తరగతుల



సర్టిఫికెట్లను అందజేశారు. ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి ఒక్కరు సమిష్టిగా ఉంటూ గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న శిక్షణను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీలత, సూపర్డెంట్ హరి శివకుమార్, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

## నాణ్యత లేని బీటీ రోడ్డు పనులు

**మోత్కూర్ రూరల్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలోని జా మ చెట్ల బావి నుండి కొండాపురం గ్రామం వరకు జరుగుతున్న బీటీ రోడ్డు నిర్మాణం పనులు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మిస్తున్నారని స్థానికులు ఆరోపించారు . కొండాపురం నుండి జామ చెట్ల బావి వరకు మరియు సిసి రోడ్డు నిర్మాణం డ్రైనేజీలకు ఐదు కోట్ల నిధులు మంజూరు చేశారు. గత మూడు నెలల క్రితం తుంగతుర్తి ఎమ్మెల్యే మందల సామిల్ శంకుస్థాపన చేసి కాంట్రాక్టర్ పనులు ప్రారంభించారు. రోడ్డుకి ఇరువైపుల పోయాల్సిన మట్టిని రైతుల పట్టా భూమి నుండే గుంతలు తీసి పోసి రూరల్ తో తొక్కించారని మాకు భూమి నష్టం జరిగిందని రైతుల ఆరోపించారు. డస్ట్ కంకర రోలర్ తో తొక్కించి నీటితో క్యూరింగ్ చేయకుండా రెండు మూడు రోజులకొకసారి క్యూరింగ్ చేయడంతో పరిసర ప్రాంతాలని దుమ్ముతో పేరుకుపోయాయి. పోసిన డస్ట్ కంకరపై రోజు క్యూరింగ్ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. అంతేకాకుండా కొండాపురం గ్రామం వరకు కాకుండా రామవరం శివారు వరకు రోడ్డు పనులు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. కొండాపురం గ్రామ ప్రజల యొక్క భూములు రామారుశివారు వరకు ఉండటం



అంతవరకు పనులు కాకుండా కొండాపురం వరకే చేస్తుండడంతో రైతులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్, వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్ గౌడ్ చొరవ తీసుకొని రామారావు శివారు వరకు పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. చేసే పనులను కూడా నాణ్యతతో చేసి దీర్ఘకాలంగ ఉండే విధంగా సదర్ కాంట్రాక్టు జాగ్రత్త తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. గుండాల శాపురం క్రాస్ రోడ్ నుండి జామ చెట్ల బాయి వరకు కూడా బీటీ రోడ్డుపై మోరీల గుంతలు ఏర్పడి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయ వాటిని వెంటనే పూర్తిచేసి దెబ్బతిన్న బీటీ రోడ్డును రిపేర్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

భూభారతి చట్టం అమలులో భాగంగా రాష్ట్రంలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో రీసర్వే చేసి భూ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా శనివారం భువనగిరి మండలం చందుపట్ల గ్రామంలో సర్పంచ్ కంకల లలిత, ఆర్డీవో కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఈ సర్వేలో గ్రామంలోని ప్రభుత్వ, ప్రైవేటు, గ్రామకంటం భూములను రీ సర్వే జరిపి ప్రతి భూ కమతమునకు భూధార్ నెంబర్ కేటాయించడం జరుగుతుందని భవిష్యత్ లో సరిహద్దు తగాదాలు రాకుండా నివారించవచ్చని తెలిపారు. ప్రతీ భూ లావాదేవీకి స్పష్టమైన సబ్ డివిజన్



ఏర్పాటు చేస్తామని అన్నారు. సర్వే నిర్వహించే సమయంలో ముందస్తు సమాచారం తెలియజేస్తామని రైతులందరూ క్షేత్ర స్థాయిలో తప్పనిసరిగా హాజరు కావలసిందిగా కోరారు. ఈ సమావేశంలో ఏడి సుజాత, తహసిల్దార్ అంజిరెడ్డి, డిప్యూటీ సర్వేయర్ భుజంగరావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ పరిపాలన అధికారి, గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది,రైతులు పాల్గొన్నారు

## సమర్థవంతమైన నాయకత్వంతోనే గ్రామ ప్రగతి

**మోత్కూర్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త;**

శిక్షణలో నేర్చుకున్న అంశాలు క్షేత్రస్థాయిలో అమలు చేసినప్పుడే గ్రామాలకు నిజమైన ప్రగతి సాధ్యమవుతుందని, ఎంపీడీవో బాలాజీ అన్నారు.వార్డు సభ్యులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తూ, పారదర్శకమైన పాలనతో తమ వార్డులను ఆదర్శంగా తీర్చిదిద్దాల సూచించారు. మోత్కూరు మండల పరిషత్ కార్యాలయంలో గత ఐదు రోజులుగా కొనసాగుతున్న గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, ఉపసర్పంచుల శిక్షణ కార్యక్రమాలు శనివారం ముగిశాయి. ఈ కార్యక్రమాల్లో తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018పై అవగాహన కల్పించడంతో పాటు గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్ యంగా ఈ శిక్షణను నిర్వహించారు. మండలంలోని 10 గ్రామ పంచాయతీలకు చెందిన 88 మంది వార్డ్ మెంబర్లు ఈ శిక్షణ కార్యక్రమాలకు హాజరయ్యారు.ఈ ఐదు రోజుల శిక్షణలో మాస్టర్ ట్రైనర్లు వి. నరేందర్, వి. సైదిరెడ్డి, ఎస్.కె. హుస్సేన్, మరియు ఎం.ఏ. అబ్దుల్ ఖదీర్ లు మొత్తం 19 ప్రధాన అంశాలపై సభ్యులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీ



అభివృద్ధి ప్రణాళికల తయారీ, రికార్డుల నిర్వహణ, పారిశుద్ధం, త్రాగునీరు, గ్రామ పంచాయతీ సమావేశాల నిర్వహణ తీరుపై క్షుణ్ణంగా వివరించారు. ప్రజాప్రతినిధులు తమ విధులను ఎలా నిర్వర్తించాలి, నాయకత్వ లక్షణాలను ఎలా పెంపొందించుకోవాలి, పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకుంటూ గ్రామాభివృద్ధిలో ఎలా భాగస్వాములు కావాలనే అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. శిక్షణ చివరి రోజున అధికారులు వార్డు సభ్యుల నుంచి ఫీడ్‌బ్యాక్ సేకరించి, వారి సందేహాలను నివృత్తి చేశారు.

## జిల్లా పరిషత్ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు కష్టపడి చదివి నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు విద్యార్థులకు సూచించారు. శనివారంభువనగిరి పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులను సైన్సు ,గణితంలో పలు విధాలుగా ప్రశ్నలు అడిగి విద్యార్థుల ప్రతిభను తెలుసుకున్నారు. కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి విద్యార్థులకు భోజనం వడ్డించారు. బియ్యం నాణ్యత తగ్గడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని,మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అధికారులకు సూచించారు.






## జిల్లా ఈడిసీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ముద్ర యోజనపై అవగాహన సదస్సు



**ఆత్మకూరు ఎం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త.**

ఎంఎస్ఎంఈ-ర్యాంప్ కార్యక్రమం లో భాగంగా జిల్లా పరిశ్రమల కేంద్రంలోని ఈడిసీ మేనేజర్ కుమ్మరికుంట్ల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని మహిళా సమాఖ్య భవనంలో ప్రధానమంత్రి ముద్ర యోజనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎల్వో ట్రైనర్ హేమాద్రి ముద్ర రుణాలైన శిశు, కిషోర్, తరుణ్ వివరాలు, అర్హతలు, పత్రాలు, రీపేమెంట్ వ్యాపారం ఎలా చేసుకోవాలి దానియొక్క విధి విధానాల పై అవగాహన కల్పించారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ శివ రామకృష్ణ మాట్లాడుతూ అర్హులైన వారు సరైన పత్రాలతో బ్యాంకును సంప్రదిస్తే ముద్ర రుణాలు సులభంగా మంజూరు అవుతాయని బ్యాంకుల రుణాల విషయంలో బ్యాంకుల విధి విధానాలు షరతులు వివరించారు. ఎంఎస్ఎంఈ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వ్యాపార అవకాశాలు పెంచడమే లక్ష్ యమని, వ్యాపారం ప్రారంభించాలనుకునే వారు ఈడీసీ ని సంప్రదించాలని లీడ్ బ్యాంక్ ఆఫీసర్ వంశీ తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీసు ధనలక్ష్మి ్మ మాట్లాడుతూ కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలకు రుణాలు వ్యాపారాలపై అవగాహన వస్తుందని ఇక్కడ ఏర్పాటు చేయడం హర్షణీయం అని తెలిపారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజరు , ఈడీసీ అసిస్టెంట్ మేనేజర్ బత్తినీ మహేష్, పల్లవి ,పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఈడిసీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ముద్ర యోజనపై అవగాహన సదస్సు

**ఆత్మకూరు ఎం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త.**

ఎంఎస్ఎంఈ-ర్యాంప్ కార్యక్రమం లో భాగంగా జిల్లా పరిశ్రమల కేంద్రంలోని ఈడిసీ మేనేజర్ కుమ్మరికుంట్ల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని మహిళా సమాఖ్య భవనంలో ప్రధానమంత్రి ముద్ర యోజనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎల్వో ట్రైనర్ హేమాద్రి ముద్ర రుణాలైన శిశు, కిషోర్, తరుణ్ వివరాలు, అర్హతలు, పత్రాలు, రీపేమెంట్ వ్యాపారం ఎలా చేసుకోవాలి దానియొక్క విధి విధానాల పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీసు ధనలక్ష్మి ్మ మాట్లాడుతూ కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలకు రుణాలు వ్యాపారాలపై అవగాహన వస్తుందని ఇక్కడ ఏర్పాటు చేయడం హర్షణీయం అని తెలిపారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజరు , ఈడీసీ అసిస్టెంట్ మేనేజర్ బత్తినీ మహేష్, పల్లవి ,పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## పాలడుగు అమ్మ ఆదర్శ పాఠశాల నూతన కమిటీ ఎన్నిక

**మోత్కూర్ రూరల్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

పాలడుగు గ్రామ పాఠశాల పేరెంట్స్ కమిటీ సమావేశంలో నూతన చైర్మన్గా మిడిదొడ్డి శైలజను శనివారం ఎన్నుకున్నారు. మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరంలో పాఠశాల విద్యార్థుల సంఖ్యను 100 పైగా పెంచడానికి ప్రయత్నిస్తూ పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చుకోవడం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ అంతటి భగవంతు, ఉప సర్పంచ్ దడిపల్లి సైదులు అమ్మ ఆదర్శ పాఠశాల మాజీ చైర్మన్ పబ్బు అరుణ ప్రధానోపాధ్యాయులు కమలాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



## గంగదేవర జాతరకు ముమ్మర ఏర్పాట్లు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

యాదవ కులస్తుల అరాధ్యదైవమైన గంగదేవర (గంగమ్మ) జాతరకు గోగువారి గూడెం గ్రామంలో ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు గౌని గంగయ్యయాదవ్, బొడ్డ సోమలింగంయాదవ్, జంగ స్వాములోరు, మట్టిపల్లి యాదవ్, పగిడి సోమయ్య యాదవ్, మేకల గోపయ్య యాదవ్ లు శనివారం మిర్యాలగూడ మండలంలోని గోగువారిగూడెం గుడి వద్ద ఏర్పాట్లు పరిశీలించి మాట్లాడారు. అమ్మవారి దీవెనలతో గత 36 ఏళ్లుగా గ్రామస్తుల పాడిపంటలు వృద్ధి చెంది సుఖశాంతులతో ఉంటున్నారని పేర్కొన్నారు. కోరిన కోర్కెలు తీర్చే తమ అరాధ్య దైవమైన అమ్మవారి జాతర గజ్జెల లాగులు ధరించి బేరిల మోతల నడుమ ఆదివారం బోనాల గంపలు ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ జాతరకు ఐలాపురం, అభంగాపురం, పెద్ద దేవులపలి, బాబుసాయిపేట, అన్నపురెడ్డి గూడెం, వేములపల్లి తదితర గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజర వుతున్నందున గుడి వద్ద తాగునీటి వసతి, పారిశుద్య పనులను చేపట్టినట్లు వారు పేర్కొన్నారు.






## బస్సు సౌకర్యం కల్పించాలని వినతిపత్రం అందచేత



మాడుగులపల్లి, ఫిబ్రవరి 21ప్రభాతవార్త

ప్రయాణికుల, మహిళల సౌకర్యార్థం, మిర్యాలగూడ నుంచి మాడుగులపల్లి, ఇందుగుల మీదుగా ఆగమోత్కూర్ నుంచి పాముల పాడు మీదుగా సూర్యాపేట వరకు, పల్లె వెలుగు బస్సును అందుబాటులోకి తీసుకురావాలని, గతంలో కొన్ని, రోజులు తోపుచర్ల మీదుగా పాములపాడు నుంచి సూర్యాపేట కు బస్సు నడిపి మరల మనేశారని, తిరిగి రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమల వుతున్నప్పటికీ, మా, మాడుగులపల్లి మండలంలోని, ఆగమోత్కూర్, పాములపాడు, తోపుచర్ల, చిరుమర్తి, ఇందుగుల గ్రామాలకు ఇప్పటికి బస్సు సౌకర్యం లేకపోవడం బాధాకరమని, ఇకనైనా, మధుగిలపల్లి నుంచి ఇందుగుల, ఆగమోత్కూర్, చిరుమర్తి, పాములపాడు మీదుగా సూర్యాపేట వరకు మహిళలకు, ఆయా గ్రామాల ప్రజలకు బస్సు సౌకర్యం కలిగేలా చూడాలని. శనివారం ఆగమోత్కూర్ సర్పంచ్ అండెం రేణుక యాదయ్య ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఆర్టీసీ సూపర్వైజర్ నాగమణి కి వినతిపత్రం అందచేశారు. వారి వెంట భూపతి ఉపయ్య, పతాని శ్రీను తదితరులున్నారు.

## మన సంస్కృతి ని కాపాడుదాం

మాడుగులపల్లి, ఫిబ్రవరి 21ప్రభాతవార్త



ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగిసు ందని, ఆగమోత్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు మందడి రమజ్యోతి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతరిస్తున్న అమ్మ బాషను కా పాడుకోవడం కొరకు, భహుభాష అభ్యాసనాన్ని ప్రోత్సహిస్తూనే, మాతృ భాషను గౌరవించేందుకు, యునేస్కో 1999 ఫిబ్రవరి 21 ని, అంతర్జాతీయ మాతృభాష దినోత్సవంగా ప్రకటించిందని,2000 సంవత్సరం ఫిబ్రవరి 21 ని మాతృభాష దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని మాతృభాష ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియచేశారు.

## సంత్ సేవలాల్ జయంతిని విజయవంతం చేయాలి



మిర్యాలగూడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మిర్యాలగూడ నియోజకవర్గంలో ఈ నెల 23న జరగనున్న శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287 జయంతిని జయప్రదం చేయాలని సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొర్ర నాగు నాయక్,రవితేజ నాయక్ లు కోరారు.శనివారం పట్టణంలోని ఎఫ్ సి ఐ లో హమాలీలకు సేవాలాల్ జయంతి ఉత్సవాల గురించి ఆహ్వాన పత్రాలు అందించి కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.అత్యంత వైభవంగా నిర్వహించబడే సేవాలాల్ జయంతి ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో పాల్గొని బోగ్ బండారా కార్యక్రమంలో పాల్గొనాలని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని సూచించారు. గిరిజన వేషాధారణ, డప్పు వాయిద్యాలు, కోలాట బృందాలతో ఎంపీడీవో కార్యాలయం నుండి బంజారా భవనం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు దాస్య నాయక్,భాస్కర్ నాయక్,బాలాజీ నాయక్,విజయ్ నాయక్,బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న వెంపటి గ్రామ యువత

తుంగతుర్తి. ఫిబ్రవరి 21. ప్రభావతవార్త.

ఓ పేద వ్యక్తి మరణించడంతో కుటుంబ సభ్యులు దహన సంస్కారాలు నిర్వహించడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గమనించిన ఓ దాత పెద్దమనసుతో ముందుకు వచ్చారు. తనవంతు ఆర్థిక సహాయం అందించి దహన కార్యక్రమాలు సజావుగా జరిగేలా సహకరించారు. మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన కొండగడువుల లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి మృతి చెందగా మడిపెద్ది మధు దహన సంస్కారాలకు రూ.5000 వేలు ఆర్థిక సహాయం చేసి తన మానవత్వాన్ని చాటుకోగా.. వెంపటి వాట్సాప్ గ్రూపులో సమాచారం ఇవ్వగా గ్రామ యువత తమ ఎవరికి తోచినంతగా వారు ఆర్థిక సహాయం చేసి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా పెద్ద మనసు చాటుకున్నారు.ఈ సందర్భంగా గ్రామస్థులు వారిని అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శమని కొనియాడారు. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం నిజమైన మానవత్వమని పేర్కొన్నారు.

## శ్రీనిధి బకాయిలు త్వరితగతిన చెల్లించాలి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



శ్రీనిధి రుణాలు పొందిన వారు త్వరితగతిన బకాయిలు చెల్లించే విధంగా వార్డ్ ఆఫీసర్లు, మెప్మా రిసోర్స్ పర్సన్ లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మిర్యాలగూడ మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ కోరారు. శనివారం మిర్యాలగూడ మున్సిపల్ సమావేశం మందిరంలో శ్రీనిధి రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. శ్రీనిధి జోనల్ మేనేజర్ అనంత కిషోర్ మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ఏర్పాటు చేసుకుంటే శ్రీనిధి రుణాలు మహిళా సంఘాలకు అందజేస్తామని తెలిపారు. శ్రీనిధి బకాయిలు పెరుగుతున్నాయని, 100 శాతం రికవరీ ఉండాలన్నారు. ఏప్రిల్ నెల నుంచి కొత్త ఎంటర్ప్రైజెస్ ప్రారంభిస్తున్నామని, రుణాలు తీసుకున్న సంఘాలు సక్రమంగా రుణాలు చెల్లిస్తే ఇన్సెంటివ్ ఇస్తామన్నారు. 31 మార్చి వరకు బకాయిలు పూర్తిగా చెల్లించాలన్నారు. మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్ మాట్లాడుతూ వార్డు ఆఫీసర్లు ప్రతిరోజు ఒక గంట సమయం మెప్మా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. 70 లక్షల శ్రీనిధి రుణం 55 మంది బ్యూటీ పార్లర్ నిర్వహించే వారు తీసుకున్నారని తెలిపారు. వచ్చే మార్చి 31 నాటికి 100 శాతం ప్రాపర్టీ టాక్స్ వసూలు చేయాలని కోరారు. ప్రతి ఇంటికి టాక్స్ నోటీస్ అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ జ్ఞానేశ్వరి, డిఆర్డిఏ. ఏ పి డి. శ్రవణ్ కుమార్ ,శ్రీనిధి రీజనల్ మేనేజర్ ,శ్రీలేఖ, మెప్మా టిఎంసి బక్కయ్య, సి ఓ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సతీష్, శ్రీనిధి మేనేజర్ సుధాకర్, అసిస్టెంట్ మేనేజర్లు మల్లేశ్వరి, ఉమా వార్డ్ ఆఫీసర్లు జె. మనీషా తో పాటు రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి ఐక్యంగా ముందడుగు



జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 21 (ప్రభాత వార్త):

రామన్నగూడెం గ్రామాన్ని ప్రతి రంగంలో అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు గ్రామస్తులు అంతా కలిసికట్టుగా పనిచేయాలని సర్పంచ్ కర్నాటి వెంకన్న గ్రామసభలో పేర్కొన్నారు. పంచాయతీ కార్యాలయం ఆవరణలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాజకీయ విభేదాలకు అతీతంగా గ్రామ సమగ్ర అభివృద్ధినే తన ప్రధాన లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు తెలిపారు. సభలో వివిధ అభివృద్ధి ప్రతిపాదనలు చర్చించి ఆమోదించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నీరజ, ఉపసర్పంచ్ లింగంపల్లి రవిందర్, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, అంగన్వాడీ టీచర్ పుష్పలత, వార్డు సభ్యులు నర్సింహ్మ, మాగి మీనాక్షి , మర్రి లతీఫ్, గంట రవి, ముప్పపోతుల సరిత రామకృష్ణ, తవిటి సైదులు, శారద నాగరాజు, ముధావత్ తనేష్, స్రవంతి, నాయకులు, శాఖాధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు యల్లయ్య అనారోగ్యం మృతి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు, మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ కు చెందిన మల్లం యల్లయ్య (60) అనారోగ్యం తో హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ మరణించాడు. ప్రస్తుతం యల్లయ్య పట్టణంలోని షాబునగర్ జడ్పీ స్కూల్ లో డిప్యుటేషన్ పైన రికార్డు అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ ఏడాది అక్టోబర్ మాసంలో పదవి విరమణ పొందనున్నాడు.ఇతనికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.యల్లయ్య కురుమ కులస్తులను ఐక్యం చేసి వారి సమస్యల సాధన కోసం కృషి చేశాడు. మిర్యాలగూడ లో బీరప్ప గుడి నిర్మాణానికి ఎంతో కృషి చేసి ఘనంగా బీరప్ప పండుగను జరిపించడం విశేష కృషి చేశాడు.యల్లయ్య అకాల మరణం పట్ల కురుమ సంఘం పెద్దలు, ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు, పట్టణ ప్రజలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లబోతుల భాస్కర్ రావు,జూలకంటి రంగారెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, మిర్యాలగూడ మున్సిపల్ ఛైర్మెన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, కౌన్సిలర్ మల్లం రమేష్, జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు జమ్ము రమేష్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నారి ఐలయ్య , శాలిగౌరారం లయన్స్ క్లబ్ జోన్ ఛైర్మెన్ బుడిగె శ్రీనివాసులుతో పలువురు నాయకులు యల్లయ్య భౌతిక ఖాయం పై పుష్ప గుచ్చం ఉంచి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలి

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :



విద్యార్థుల్లో అంతర్గతంగా దాగి ఉన్న సృజనాత్మకత ను వెలికి తీసే విధంగా ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు సమిష్టిగా కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అన్నా రు. శనివారం హుజూర్ నగర్ పట్టణం లోని గ్రీన్ వుడ్ పాఠ శాల లో నిర్వహించిన ఎడ్యుకేషన్ ఫెయిర్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ విద్యా ర్థులు చదువులో భాగంగా కొత్త ఆవిష్కరణలను కనుగొనే విధం గా కృషి చేయాలని సూచించా రు. మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు వైజ్ఞానిక, విలువలతో కూడిన బోధన చేయడం పట్ల యాజమాన్యం, ఉపాధ్యా యులకు అభినందనలు తెలిపారు. పాఠశాల చైర్మన్ తుమ్మ లూర్దు మర్రెడ్డి మాట్లాడుతూ పాఠశాల లో విద్యార్థులకు పోటీ ప్రపం చానికి అనుగుణంగా అన్ని రకాల సబ్జెక్టులలో రాణిం చే విధంగా విద్యా బోధన, సామాజిక విలువలు నేర్పిస్తు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ తుమ్మ సరిత, ప్రిన్సిపల్ రాజా రెడ్డి, క్యాంపస్ ప్రిన్సిపల్ కృష్ణారావు కౌన్సిలర్లు ఎరగని సుష్మ మురళి, దొంతిరెడ్డి పద్మ, కోతి సంపత్ రెడ్డి,వల్లపు దాసు కృష్ణ, సులువ నాగలక్ష్మి చంద్ర శేఖర్, ఉపాధ్యాయులు విద్యా ర్థులు, పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు

## పెన్షనర్ల సమస్యలపై నిరంతర పోరాటం

నేరేడుచర్ల ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



పెన్షనర్ల సమస్యలపై నిరంతర పోరాటం చేపడతామని నేరేడుచర్ల పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి అన్నారు, శనివారంనేరేడుచర్ల పెన్షనర్స్ భవనము లో నిర్వహించిన సామూహిక జన్మదిన వేడుకలలో మాట్లాడుతూ హెల్త్ కార్డులు లేని వారికి వెంటనే హెల్త్ కార్డు లు మంజూరు చేయాలని కోరారు, 2024 ఏప్రిల్ లో పదవి విరమణ పొందినటువంటి పెన్షనర్లకు రావలసినటువంటి గ్రాటివిటీ కమిటీ రేషన్ ఏరియర్స్ ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు మొదట ఈనెల లో జన్మించిన భువనగిరి లక్ష్మమ్మ గుంపుల విజయలను పూలమాలలతో శాలువాలతో సన్మానించి కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమంలో పి సత్యనారాయణ బి బుద్ధారెడ్డి బి సుందరయ్య వి లక్ష్మారెడ్డి కే రంగారెడ్డి వై లక్ష్మీకాంతమ్మ సిహె చ్ వీరభద్రరావు వెంకటేశ్వర్లు జి వీరారెడ్డి ఆర్ మంగ్య పి శ్రీరామ్ రెడ్డి జయసుందర్రావు ఎన్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు

## నేడు మహాదేవపూర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

మహాదేవపూర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖ కీలక సమాచారం అందించింది. సబ్ స్టేషన్లలో అత్యవసర మరమ్మత్తులు చేపట్టనున్న కారణంగా నేడు ఆదివారం మధ్యాహ్నం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు తెలిపారు .ముఖ్యంగా మహాదేవపూర్, సూరారం మరియు పెద్దంపేట సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో మధ్యాహ్నం 3:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు. విద్యుత్ లైన్ల నిర్వహణ మరియు సాంకేతిక సమస్యల పరిష్కారం కోసమే ఈ కోత విధిస్తున్నట్లు పేర్కొన్నారు. నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేసి సాయంత్రం 5 గంటల తర్వాత సరఫరాను పునరుద్ధరిస్తామని వెల్లడించారు. కావున వినియోగదారులు ఈ సమయాన్ని గమనించి, విద్యుత్ శాఖకు సహకరించాలని అధికారులు కోరారు.

## చైర్మన్, వైస్ చైర్మన్ లకు ఘన సన్మానం

నేరేడుచర్ల ఫిబ్రవరి 20 ప్రభాతవార్త





నేరేడుచర్ల మున్సిపాలిటీ కి నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మెన్ నూకల సందీప్ కుమార్ రెడ్డిలను శనివారం ధాన్యం కమిషన్ అసోసియేషన్, బిజెపి పార్టీల ఆధ్వర్యంలో వేరువేరుగా పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు, వీరితో పాటు 9 వ వార్డు కౌన్సిలర్ ఇంజమూరి శ్రీకాంత్, 12వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ అబ్దుల్ కలీంను సన్మానించారు, ఆయా కార్యక్రమాలలోకమిషన్ అసోసియేషన్ అధ్యక్షుడుప బూసిపల్లి వెంకటరెడ్డి, కోశాధికారి పోతుగంటి సత్యనారాయణ, రాచకొండ శ్రీనివాసరావు ,భువనగిరి అంజయ్య ,గుండా సత్యనారాయణ మాసేట్టి సైదయ్య వెంపటి వెంకన్న. యాద అనిల్ ,యాదవ్ శేఖర్, సోమాచారి,మాశెట్టి మోహన్, గరిణె వేణుగోపాల్ ,తోగరు వెంకటేశ్వర్లు, గరిణె ప్రసాదు,గరిణే కామేశ్వరావు, మాజి కౌన్సిలరు నాగయ్య. గంటా సైయిదులు, పట్టణ బిజెపి అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి తాళ్ల నరేందర్ రెడ్డి, జిల్లా నాయకులు సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, నాయకులు వురిమళ్ళ రామ్మూర్తి, ఆకుల జగతయ్య, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నందిపాటి హిందూజ, కొప్పు లక్ష్మీనారాయణ, ఆఫీస్ ఇన్చార్జి దేవిరెడ్డి నాగిరెడ్డి, కాలం శైలజ తదితరులు పాల్గొన్నారు

## సుందరి కిరణ్ భాగస్వామ్య వ్యవహారాలపై ఏసీబీ విచారణ

నేరేడుచర్ల ఫిబ్రవరి21 ప్రభాతవార్త



సూర్యాపేట జిల్లాలో గతంలో డీఆర్డీఏ పీడీగా చేసి ప్రస్తుతం మహబూబ్ నగర్ జిల్లాలో ఏడీఏగా పనిచేస్తున్న సుందరి కిరణ్ కుమార్ ఇళ్లపై,ఆయన గతంలో భాగస్వామ్యులుగా ఉన్న మిల్లుపై ఏసీబీ అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా ఏక కాలంలో దాడులు నిర్వహించారు. నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి అవని రైస్ మిల్లులో 2020 వరకు కిరణ్ తండ్రి కోటేశ్వరావు భాగస్వామిగా ఉన్నాడు. అప్పుడు రైస్ మిల్లు మేనేజింగ్ పార్ట్నర్ గా ఉన్న దేవిరెడ్డి వెంకటరెడ్డిని మిల్లు వద్దకు పిలిచి ఏసీబీ నల్గొండ డీఎస్పీ జగదీశ్చంద్ర విచారణ నిర్వహించారు. అప్పటి లావా దేవీలకు సంబంధించి వివరాలు అడిగితే తాను వివరించినట్లు వెంకటరెడ్డి తెలిపారు. మిల్లులో భాగస్వామికి సంబంధించి ఎటువంటి వివరాలు లేవని, అప్పట్లో లాభాలు వచ్చిన దాఖలాలు లేవని ఏసీబీ డీఎస్పీ జగదీశ్చంద్ర తెలిపారు. కేసు మహబూబ్నగర్ జిల్లాకు సంబంధించిందని, అన్ని వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.

## హుజూర్ నగర్ వార్త

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త : నియోజకవర్గంలో ఉన్న



జర్నలి స్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పలువురు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ నాయకులు పేర్కొన్నారు. శనివారం హుజూర్ నగర్ నియో జక వర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షు డు దొంతగాని రాజా రమేష్ గౌడ్ ఆధ్వర్యం లో ఎల క్ట్రానిక్ మీడియా సమావేశం హుజూర్ నగర్ పట్టణంలో నిర్వహించారు. సమావేశంలో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు లు ఎదుర్కొంటున్న సమస్యల పై చర్చించి ఐక్యంగా పోరాడాల ని నిర్ణయించారు. ఈ కార్యక్ర మం లో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా నాయకులు త్రిపురం నరసింహా రెడ్డి,( ఎన్ టివి ) తండు వెంకన్న గౌడ్ ( ఐ న్యూ స్) పొట్ట లక్ష్మణ్ (ప్రైమ్ 9), లింగం మధు (శక్తి న్యూస్ ) నియోజకవర్గ టీ యూ డబ్ల్యూ జే 143 అధ్య క్షులు రమేష్ రెడ్డి, శంకర్ (10 టీవీ) నరేష్ (వి 6), వెంకట్ రెడ్డి (బిగ్ టీవీ), వెంకటేష్ (సాక్షి) రమేష్ తండు నరేష్ కుమార్ (ఎ బి ఎన్ ) సందీప్ (రాజ్ న్యూస్) నాగ రాజు (జై తెలంగాణ) సందీప్ (6 టీవీ)శ్యామ్ (99 టీవీ ) మహేష్ (స్వతంత్ర టీవీ) తదితర జర్నలి స్టులు పాల్గొన్నారు

## హుజూర్ నగర్ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లకు సన్మానం

హుజూర్ నగర్, టౌన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :



హుజూర్ నగర్ మున్సిపల్ చైర్ పర్సన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ రావు లను 16వ వార్డు మాజీ కౌన్సిలర్ కారింగుల విజయ వెంకటేశ్వర్లుగౌడ్ ఆధ్వర్యంలో శనివారం పూలమాలలు శాలు వాలతో సన్మానించి శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపా లిటీలో 16వ వార్డు పై ప్రత్యేక శ్రద్ధ వహించి అభివృద్ధి పరచా లని కోరారు. ఈ సందర్భం గా చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జు న్ రావు లు మాట్లాడుతూ అన్ని వార్డులతోపాటు 16 వ వార్డ్ అభివృద్ధికి అన్నీరకాలుగా కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి ఓడిపో యిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల వార్డుల అభివృద్ధి విషయంలో వారి సూచనలు పరిగణ లోకి తీసుకుంటామన్నారు. ఈ కార్య క్రమం లో కుక్కడపు మహేష్ గౌడ్, చామకూరి శ్రీధర్, కుక్క డపు నరసింహారావు, నక్క నరేష్, నక్క బాలకృష్ణ, బత్తిని వీర ప్రసాద్, కారింగుల వినోద్, ఆకుల వినోద్, బంటు బుచ్చ య్య, కొండ హరీష్, ముత్తు వినోద్ రుద్రోజు సతీష్, బత్తిని సాయి, కుక్కడపు మేఘాంష్ తదితరులు పాల్గొన్నారు.

# యాదిలో నా తెలంగాణ పురిటిగ డ్డ ఉస్మానియా యూనివర్సిటీ

## సందర్శించిన తొలి మలి దశ ఉద్యమకారుడు వంచ వీరారెడ్డి

**రాజాపేట ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



హైదరాబాద్ మహానగరం నడిబొడ్డున ఉస్మానియా యూనివర్సిటీ తెలంగాణ పురిటిగడ్డ ను తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమకారుడు వంచ వీరారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా నాటి తెలంగాణ ఉద్యమం యాది కొచ్చి విలేకరులకు వివరించాడు. ఆడుతూ పాడుతూ చదువుకునే సమయంలో తెలంగాణ స్వరాష్ట్రం కోసం 69 ఉద్యమం ఉవ్వెత్తున ఎగుస్తున్న రోజులవి. ఆరోజు నాకు యాది కొచ్చింది. ఆనాటి ఉద్యమాన్ని యాది చేసుకుంటూ గత స్మృతుల గుర్తుగా ఈరోజు ఉద్యమాల పురిటిగడ్డ ఉస్మానియా యూనివర్సిటీ సందర్శించాను. నా మదిలో పదిలంగా ఉన్న 69 ఉద్యమం గుర్తుకు వచ్చాయి. నేను యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన వంచ వీరారెడ్డి ని. అప్పుడు నా వయస్సు 15 ఏండ్లు. హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమం ఎగిసిపడుతుంది. ఎక్కడ చూసినా ఉద్యమాలతో పల్లె నుంచి పట్నం దాకా హోరెత్తింది. ఆ ఉద్యమానికి నాతోపాటు మరికొంతమంది విద్యార్థులు ఆకర్షితులమయ్యాము. చదువులు సైతం పక్కన పెట్టి స్వరాష్ట్ర సాధన ఉద్యమ పిలుపునందుకొని నా వంతుగా నేను ఉద్యమంలో భాగస్వామ్యం అయ్యాను. మా గ్రామం నుంచి రాయగిరి, భువనగిరి పట్టణాలకు చేరుకొని రైలు ఎక్కి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో దిగి కాలినడకన ఉస్మానియా యూనివర్సిటీ చేరుకునే వాళ్ళం. ఉద్యమాన్ని చూస్తే మరుగుతున్న రక్తంతో ఉరకలేసే వయసుతో జై తెలంగాణ జై జై తెలంగాణ నినాదించాం. ఒకవైపు విద్యార్థులు పోలీసుల లాఠి దెబ్బలకు గురైన ఉద్యమాన్ని వీడలేదు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అవుతుందన్న సమయంలో కొంతమంది ఆంధ్ర నాయకుల కుట్రలతో రాష్ట్ర అవతరణ నిలిచిపోయింది. అప్పుడు మా మనసు కలత చెంది ఎంతో విచారణ చెందం. తిరిగి తెలంగాణ ప్రజలకు దేవుడు రూపంలో వచ్చిన కేసీఆర్ తో పోరాటం మొదలై, మలిదశ ఉద్యమంలో కల నెరవేరింది. స్వరాష్ట్ర ఆకాంక్ష నాతోపాటు తెలంగాణ ప్రజలు ఆనందంగా ఉన్నామని గుర్తు చేశారు.

## మొదటి విడత శిక్షణను పూర్తి చేసుకున్న వార్డు సభ్యులు



**తుర్కపల్లి ,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మొదటి విడత ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు ఐదు రోజులపాటు శిక్షణ పూర్తయిందని ఎంపీడీవో లెంకల గీతారెడ్డి తెలిపారు.. శనివారం ట్రైనింగ్ పూర్తయిన వార్డు సభ్యులకు సర్టిఫికెట్లను అందజేశారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటి విడత 133 మంది వార్డు సభ్యులకు శిక్షణను ఇచ్చినట్లు తెలిపారు. రెండో విడత ఈనెల 23 నుండి 27 వరకు 132 మంది సభ్యులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు జహంగీర్, సంతోష్ కుమార్ ,మాస్టర్ ట్రేనర్స్ సాయికుమార్, ఎండి అల్తాఫ్ ,పవన్ కుమార్, గణేష్, ఉపసర్పంచ్లు ,వార్డు సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## మృతురాలు కుటుంబానికి బియ్యం అందజేత

**తుర్కపల్లి ,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

గంధమల్ల గ్రామానికి చెందిన కూతురు బాలమ్మ ఇటీవల మరణించడంతో ఆమె కుటుంబానికి బొత్త ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ బొత్త రాములు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి బాలరాజు, కూతురు లింగం, కుక్కట్ల ఇస్తారి, కలకుంట్ల సత్యనారాయణ, సాప కిష్టయ్య, ఆలేటి శ్రీశైలం, సాగర్ల బాలరాజ్, శాగ మల్లయ్య, బ్యాగరి అశోక్, కర్ణాకర్, పాల్గొన్నారు

## దత్తాయపల్లి లో ఎన్ఎస్ఎస్ క్యాంప్

**తుర్కపల్లి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో భువనగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి డిగ్రీ కళాశాల నుండి ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో గ్రామంలో ఎన్ ఎస్ ఎస్ క్యాంపు ను నిర్వహించారు. సర్పంచ్ జేరిపోతుల కర్ణాకర్ తో కలిసి గ్రామంలోని మెయిన్ రోడ్డు నుండి గ్రామం చివరి వరకు రోడ్డుకు ఇరువైపుల చెత్తను శుభ్రం చేసి శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కనక బాలరాజు, ఉపసర్పంచ్ బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి బొల్లారం నరసింహ, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు దేవరుప్పల మల్లేశం, దానబోయిన పోచయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు

## మహిళా భవన నిర్మాణానికి శంకుస్థాపన



**రాజాపేట ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

చల్లూరు గ్రామంలో మహిళా సంఘం భవనం కోసం ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య పది లక్షల రూపాయల వ్యయంతో నిధులు మంజూరు చేయగా శనివారం సర్పంచి భీమగాని రూప బాల నరసయ్య గౌడ్ శంకుస్థాపన చేశారు . ఈ సందర్భంగా సర్పంచ్ భీమగాని రూప బాలనర్సయ్య మాట్లాడుతూ, గ్రామ మహిళల విన్నపాన్ని మన్నించి వెంటనే భవనం మంజూరు చేసిన ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొంత సుధాకర్ తో పాటు వార్డు సభ్యులు గుంటి భాగ్య కృష్ణ, బైకాని కావ్య కంకయ్య, గణపురం శ్రీకాంత్, సొల్లేటి కవిత స్వామి, భీమగాని కవిత కృష్ణ, మహేశ్వరం మాధురి సుధాకర్, బడే రాజు, గంగు రాజిరెడ్డి, ఎస్.కె. మీరా, గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని ఈ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కష్టపడి ఇష్టంతో చదివి ఉన్నత స్థానాలు సాధించాలి



**.. ఆలేరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

: కష్టపడి, ఇష్టంతో చదివి ఉన్నత స్థానాలు సాధించి తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్ సూచించారు. శనివారం ఆలేరు పట్టణంలోని ఎస్ ఆర్ జూనియర్ కాలేజ్‌లో వార్షికోత్సవ (ఆన్యువల్ డే) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ మాట్లాడుతూ, విద్యార్థి దశ జీవితంలో ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. రానున్న పరీక్షల్లో ప్రతి విద్యార్థి పోటీ భావంతో చదివి, కళాశాల ప్రతిష్టను పెంచేలా ఉత్తీర్ణత శాతం అధికంగా తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలనతో ముందుకు సాగితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని ఆమె తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ. విద్యార్థులు విద్యతో పాటు నైతిక విలువలు కూడా అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, కళాశాల ప్రిన్సిపల్ కటకం రమేష్, డాక్టర్ తిరునగిరి శ్రీనివాస్, కృష్ణ, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, తాళ్లపల్లి మహేష్, పొరల సతీష్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.




## ఆనంద పరవశ్యంలో భక్త జన సందోహం



**యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 21 (ప్రభాత వార్త ):**

యాదగిరిగుట్ట లక్ష్మీనర సింహస్వామి దేవస్థానం లో జరుగుతున్న వార్షిక బ్రహ్మో త్సవాల్లో భాగంగా ప్రతిరోజు జరుగుతున్న అలంకార సేవలు ప్రత్యేక పారాయ ణాలు జరుగుతున్న హోమా లను చూసిన భక్తులు ఆనంద పరవశులయ్యారు స్వామి వారి దర్శించుకున్న భక్తులు తన్మయత్వంలో ఉండి పోయారు. అలంకార సేవలు ఊరేగుతున్న స్వామి వారిని చూసి భక్తులు తమ మొక్కలు మొక్కుకున్నారు. స్వామి వారి ఊరేగింపు సేవలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.జై నారసింహ జై జై లక్ష్మీనరసింహ అంటూ భక్తుల నినాదాలు చేస్తూ స్వామివారి ఊరేగింపులో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానం భక్తుల కోసం ప్రతిరోజు 2000మందికి అన్నదానంనిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఆర్టీసీ బస్సు ప్రత్యేక సౌకర్యం కల్పించింది.

## కాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణ పాఠం తప్పదు



**రాజాపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

మున్సిపల్ ఎన్నికలలో గెలవలేక, గెలిచిన కౌన్సిలర్లను భయపెట్టుకుంటూ డబ్బులు ఎగజల్లుతూ ఇది అన్యాయం అని ప్రశ్నించినందుకు చెన్నూరు మాజీ ఎమ్మెల్యే ను బాల్క సుమన్ ను కేసులు పెట్టి 14 రోజులు రిమాండ్ చేయడం అప్రజాస్వామికమని బిఆర్ఎస్ రాజాపేట మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేశు అన్నారు. శనివారం రాజపేటలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి త్వరలో ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో, రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు గుంటిమధుసూదన్ రెడ్డి, టి ఆర్ ఎస్ మండల ఉపాధ్యక్షులు, ఎస్సి సెల్ జిల్లా నాయకులు ఎర్ర గోకుల జస్వంత్, ఉపాధ్యక్షులు మొలుగు సోమలింగం గుప్త , గుంటి రాజయ్య, ఎర్రగోకుల చంద్రయ్య, ఎర్రగుంట కిషన్,అంకతి సుదర్శన్, రేణిగుంట సర్పంచ్ కర్ర వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరత పై ధర్నా

**రాజాపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

రాజాపేట మండలంలో రైతన్నలకు యూరియా కొరత పై సోమవారం నాడు ఉదయం 9 గంటల 30 నిమిషాలకు రాజాపేట లో పెద్ద ఎత్తున ధర్నా చేయనున్నట్లు బిఆర్ఎస్ నేతలు తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో వచ్చి రైతుల ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. టిఆర్ఎస్ కుటుంబ సభ్యులను, టిఆర్ఎస్ అన్ని విభాగాల అధ్యక్షులు కార్యదర్శులను, మాజీ డైరెక్టర్లు ప్రస్తుత డైరెక్టర్లు సర్పంచులు ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా అధ్యక్షురాలు అన్ని విభాగాల నాయకులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు పాల సంఘం చైర్మన్ లు, స్వచ్ఛంద సంస్థ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని రైతా రైతన్నకు మద్దతుగా పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎర్రగోకుల జస్వంత్ రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, మొలుగు సోమలింగం, మాజీ సర్పంచి కర్ల కర్ణాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు కష్టపడి చదివి నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు విద్యార్థులకు సూచించారు. శనివారంభువనగిరి పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులను సైన్సు ,గణితంలో పలు విధాలుగా ప్రశ్నలు అడిగి విద్యార్థుల ప్రతిభను తెలుసుకున్నారు. కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి విద్యార్థులకు భోజనం వడ్డించారు. బియ్యం నాణ్యత



తగ్గడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని,మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అధికారులకు సూచించారు.

## రాయరావుపేటలో అభివృద్ధి పనులు ప్రారంభం

బీబీనగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:

మండలంలోని రాయరావుపేట గ్రామంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సూచన మేరకు అభివృద్ధి పనులను గ్రామ సర్పంచ్ బొర్ర రమేష్ శనివారం ప్రారంభించారు. ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా 30 లక్షల రూపాయల నిధులతో ఎస్సీ కాలనీలో డ్రైనేజీ పనులు ప్రారంభించారు. ఎన్ఆర్ జీఎస్ పదిలక్షల రూపాయల నిధులతో మహిళా భవనం నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. సీసీ రోడ్లపై అంగన్వాడి బాత్రూం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన ధ్యేయంగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యర్కల శివ నాగరాజు గౌడ్,వార్డ్ సభ్యులు పాండాల వేదన శ్రీహరి, బొర్ర సత్యలక్ష్మి ృ వెంకటేష్, కంచి మేకల వెంకట్ కుమార్, తిప్పరబోయిన జంగమ్మ జంగయ్య, చినాల రాజు, ఎర్రంబెల్లి ప్రకాష్, రొంపి ఆనంద్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రంగోల



సత్యనారాయణ, రంగోల వంశీ, రంగోల సతీష్, కలకొండ జయప్రకాష్, గంగాదారి శంకరయ్య, బొర్ర గండయ్య, రొంపి పోచయ్య, ఎరుకల సుదర్శన్, కోట్ల పెంటేష్, బొర్ర సురేష్, పోరుబోతుల కృష్ణ, గడ్డమీది సత్యనారాయణ,రొంపి నరసింహ్మా, రొంపి చిత్తారి, గడ్డమీద కృష్ణ, గుండెబోయిన శ్రీశైలం, రొంపి రాములు, రొంపి మహేష్, రాపోల రమేష్, రొంపి రమేష్, లింగం బాయ్ సంజీవ, రొంపి సుధాకర్, రొంపి ప్రశాంత్, రొంపి శ్రీకాంత్, రొంపి ప్రభు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

పదవ తరగతి చదివే విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వెనుకబడిన వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు.శనివారం భువనగిరి పట్టణంలోని బీచ్మహళ్ల జిల్లా పరిషత్ హై స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థుల హాజరు, బోధన విధానం, పరీక్షల సన్నద్ధతపై సమగ్రంగా ఆరా తీశారు.విద్యార్థి దశలో పదవ తరగతి మొదటి మెట్టు కాబట్టి కష్టపడి చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని ఆయన సూచించారు. పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య, అందులో పదవ తరగతి చదివే వారి సంఖ్య ఎంతమంది ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతున్నారా లేదా అని విచారించారు.ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ ఫిజిక్స్, గణితం సబ్జెక్టుల్లో ప్రశ్నలు అడిగి వారి అవగాహనను పరిశీలించారు. ప్రతి రోజు ఉదయం 5 గంటలకు లేచి ఫార్ములాలను రెండు మూడు సార్లు పునశ్చరణ చేస్తే పాస్ మార్కులతో సులభంగా ఉత్తీర్ణత సాధించవచ్చని సూచించారు. పరీక్షల



సమయం దగ్గరపడుతున్నందున మరింత కష్టపడి చదవాలని ప్రోత్సహించారు.సెలవుల్లో వాగులు, చెరువుల్లో ఈతకు వెళ్లి ప్రమాదాలు తెచ్చుకోకూడదని, పరీక్షల మధ్యలో ఉన్న రెండు రోజుల గ్యాప్‌లో కూడా పాఠశాలకు వచ్చి ప్రిపేర్ కావాలని సూచించారు.అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. బియ్యం నాణ్యత సరిగా లేకపోవడంతో సంబంధిత సివిల్ సప్లైస్ అధికారులకు ఫోన్ చేసి, వెంటనే మంచి నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని, మెనూ ప్రకారం రుచికరమైన పోషకాహారాన్ని అందించాలని ఆదేశించారు.

## భద్రతా ప్రమాణాలు పాటించని రసాయన కంపెనీపై చర్య తీసుకోవాలి

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:

జిల్లాలో భద్రత ప్రమాణాలు పాటించకుండా నిరక్ష ్యం చేస్తూ కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న రసాయన కంపెనీలపై కంపెనీ కంట్రోల్ బోర్డు తక్షణమే ఇన్స్పెక్షన్ చేసి చర్యలు తీసుకోవాలని ఆలిండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడివెంకట్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బోల్లేపల్లి కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు తడక మోహన్, లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రసాయన కంపెనీలలో ప్రమాదం జరిగినప్పుడు మాత్రమే హడావిడి చేయకుండా, భద్రత ప్రమాణాలు పాటించని కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రమాద ఘటనలో భాగంగా బృందావన్ కంపెనీ పేలుళ్లలో కంపెనీ యాజమాన్యం ఎవరు చనిపోలేదని చెప్పడం విడ్డూరమని అన్నారు.డ్యూటీలో ఉండి ప్రమాదానికి గురైన కార్మికుల




సమాచారాన్ని బహిర్గత పర్చాలని డిమాండ్ చేశారు.ఘటన జరిగక ముందే కార్మిక శాఖ అధికారులు , ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ తనికీలు నిర్వహించి ఉంటే ఇలాంటి ఘటనలు జరిగేవి కావని అధికారుల అలసత్వంపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఎస్పి అక్షాంష్ యాదవ్ని సన్మానించిన తంగళ్ళపల్లి భువనగిరి రూరల్

ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :

నూతనంగా ఎన్నికైన భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్లు శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పి అక్షాంష్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా భువనగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి లా అండ్ ఆర్డర్ పరంగా తమ వంతు కృషి చెయ్యాలని కోరడంతో సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో గన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బ్రహ్మారెడ్డి, నరసింహారెడ్డి, కౌన్సిలర్ పచ్చర్ల జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.






## రైతు సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర సీఎస్ కు వినతి

భువనగిరి రూరల్ 21 ప్రభాతవార్త:



వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో రాష్ట్రంలోని రైతుల సమస్యలు పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని శనివారం బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర సీఎస్ రామకృష్ణారావును సచివాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బసవ లక్ష్మీ ృ నరసయ్య, కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్ బహూకరన

బీబీనగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:



మండలంలోని కొండమడుగు ప్రాథమిక పాఠశాల కు అదే గ్రామానికి చెందిన వైత్ టర్బో ప్రైవేట్ లిమిటెడ్ నాచారం హెచ్ఆర్ అల్లాదుర్గం మహేష్ రూ.50,000 లతో కంప్యూటర్, ప్రింటర్ లను శనివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కడెం పాండురంగం, ఉప సర్పంచ్ అరిగే శ్రీధర్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ,మాజీ హై స్కూల్ చైర్మన్ కనకబోయిన రాజమల్లేష్, వార్డు సభ్యులు కడెం అశోక్, కనకబోయిన కిషోర్, బొడ్డు భాస్కర్, మాధవరెడ్డి, అల్లాదుర్గం రాజశేఖర్, దొడ్డి రమేష్, శ్రీనాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఉత్సవ కమిటీ అధ్యక్షులుగాచెక్క సాయి ప్రకాష్భూదాన్

పోచంపల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

ముప్పల్ కేంద్రంలోని పెద్దమ్మ తల్లి ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా చెక్క సాయి ప్రకాష్ నియమించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు చెక్క బస్వరాజ్, దేవాలయ చైర్మన్ చింతల రామచంద్రం, కోసిన వీరేష్, జునుకుల జయసూర్య,శ్రీకాంత్,శివ,మణి, శివ, దేవేందర్, శ్రవణ్ ,అనిల్, సురేందర్, మహేష్ ,వేణు, అరవింద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్పి అక్షాంష్ యాదవ్ని సన్మానించిన తంగళ్ళపల్లి భువనగిరి రూరల్

ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :

నూతనంగా ఎన్నికైన భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్లు శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పి అక్షాంష్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా భువనగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి లా అండ్ ఆర్డర్ పరంగా తమ వంతు కృషి చెయ్యాలని కోరడంతో సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో గన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బ్రహ్మారెడ్డి, నరసింహారెడ్డి, కౌన్సిలర్ పచ్చర్ల జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

మోత్కూర్, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త)



:మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని అన్నెపువాడలో నిరుపేద కుటుంబానికి చెందిన కొంతం సుజాత అనారోగ్యంతో ఇటివలే మృతి చెందింది.ఆ కుటుంబానికి మన మోత్కూర్ వాట్సాప్ గ్రూప్ సభ్యులు ఆర్థికంగా అండగా నిలిచారు.ఈ సందర్భంగా మృతురాలి కుమారుడు కొంతం అంజి (20)కు మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న చేతుల మీదుగా రూ.18 వేల చెక్కుతో పాటు క్వింటాల్ బియ్యాన్ని అందజేశారు. కుటుంబం ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటంతో, గ్రూప్ సభ్యులు స్వచ్ఛందంగా సహాయం సమీకరించి అందించడం విశేషం.గత ఏడాది సుజాత భర్త యాదయ్య కూడా అనారోగ్యంతో మృతి చెందగా, అప్పటికీ ఇదే వాట్సాప్ గ్రూప్ ఆధ్వర్యంలో సహాయం అందించిన విషయం గుర్తుచేశారు. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కుమారుడు అంజి కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.ఆర్థిక ఇబ్బందులతో మన మోత్కూర్ వాట్సాప్ గ్రూప్‌ను ఆశ్రయించగా, సభ్యులు తక్షణమే స్పందించి సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రూప్ ప్రతినిధులు ధబ్బేటి సోంబాబు, కౌన్సిలర్లు కారుపోతుల వెంకన్న, మెంట రమణ నగేష్, గనగాని శైలజ నర్సయ్య, మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, అలాగే ప్రతినిధులు మొరిగాల శ్రీను, ఎం.డి. షాకీర్, బొల్లెపల్లి శ్రావణ్, ప్రకాష్ రెడ్డి, చాపల అంజయ్య, బోయిని వెంకట్, రాజయ్య, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

అడ్డగూడూరు, ఫిబ్రవరి 21ప్రభాతవార్త:

మండల పరిధిలోని డి.రేపాక గ్రామం సమీపంలో మూసి వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 3 ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపారు. శుక్రవారం అర్ధ రాత్రి ఇసుకను లోడ్ చేస్తుండగా పట్టుకున్నట్టు తెలిపారు. దీంతో నాగం కృష్ణబాబు, శ్రీనివాసరెడ్డిపై కేసు నమోదు చేశామని తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## వైద్య ఆరోగ్య మంత్రికి వినతి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ సూపర్వైజర్ మెడికల్ హెల్త్ వర్కర్స్ అసోసియేషన్ (ఎస్పీఎస్) రాష్ట్ర కమిటీ సభ్యులు శనివారం తెలంగాణ వైద్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహని కలిసి వినతి పత్రం అందించినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆసుపత్రుల్లో పని చేస్తున్న 17 వేల మంది సిబ్బంది కి థర్డ్ పార్టీ విధానంలో కాకుండా ఐ ఎఫ్ ఎం ఎస్ పద్ధతిలో వేతనాలు అందించాలని రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శిలు కుర్రి సైదయ్య, చిన్నబోస్క నరేష్ లు మంత్రిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉబ్బని రమ, ఆనంద్, శ్రీనివాస్, అనిల్ కుమార్, గొర్రె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు టై బెల్టులు పంపిణీ

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

మండలంలోని మెహర్ నగర్ గ్రామంలో శనివారం గ్రామానికి చెందిన ఉప్పునూతల నరసింహ పెద్ద కుమారుడు ప్రదుమన్ పుట్టినరోజు సందర్భంగా తన పుట్టినరోజు వేడుకలు గ్రామంలోని పాఠశాల విద్యార్థులతో కలిసి జరుపుకోవాలని ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో పుట్టినరోజు వేడుకలు జరుపుకొని అనంతరం వాడికి టై అండ్ బెల్టులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, గ్రామ సర్పంచ్ చిలువేరు లక్ష్మయ్య హాజరై విద్యార్థులకు వారితో కలిసి టై అండ్ బెల్ట్ అందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ... పుట్టినరోజు పేరిట దుబారా ఖర్చులు చేయకుండా గ్రామానికి చెందిన విద్యార్థులకు ఉపయోగపడాలని సదుద్దేశంతో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమైన విషయమని ఇది అందరికి స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఉపసర్పంచ్ పూజిత సంపత్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎదురెదురుగా రెండు స్కూటర్లు డి వ్యక్తి మృతి

తిరుమలగిరి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త.



తిరుమలగిరి మండలంలోని వెలిశాల పెట్రోల్ బంక్ సమీపంలో శనివారం రాత్రి స్కూటర్ రెండు ఢీకొని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది తిరుమలగిరి మండలంలోని కోక్య నాయక్ తండ గ్రామపంచాయతీ పరిధిలో లాక్యతండకు చెందిన గూగులోతు నెహురు మృతి చెందాడు తిరుమలగిరి నుండి స్వగ్రామానికి వెళుతున్న క్రమంలో ఈ సంఘటన చోటు చేసుకుంది అతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కర్నాటి శ్రీను కుమార్ కు అవార్డు



నిడమనూరు ప్రభాతవార్త ఫిబ్రవరి21

ప్రపంచ తెలుగు మహా సభల సందర్భంగా శనివారం రోజున అంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పొట్లూరి హరికృష్ణ ఆధ్వర్యంలో ప్రపంచ తెలుగు కవుల మహాసభలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథుల చేతుల మీదుగా ఘన సన్మానము, జ్ఞాపిక, ప్రశంసా పత్రము ను నిడమనూరు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కర్నాటి శ్రీను కుమార్ అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశిష్ట. అతిథులుగా మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, ఆంధ్రప్రదేశ్ సృజనాత్మక సాంస్కృతిక సమితి చైర్మన్ శ్రీమతి పొడపాటి తేజస్వి, నాటక అకాడమీ చైర్మన్ శ్రీ గుమ్మడి గోపాలకృష్ణ తెలుగు మరియు సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్డి విల్సన్, బాలసాహితీ కేంద్ర సాహిత్య అకాడమీ గ్రహీత శ్రీ నారం శెట్టి ఉమామహేశ్వర్, పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నిడమనూరు ప్రాథమిక ప్రధానోపాధ్యాయులు శ్రీమతి చంద్రకళ, ఉపాధ్యాయులు టీ ఝాన్సీ, కే పూర్ణిమ, కే స్వాతి, ఏ స్వాతి, తోటి స్నేహితులు అభినందనలు తెలిపారు.

## దిగ్విజయంగా శిక్షణా తరగతులను పూర్తి చేసుకున్న వార్డు సభ్యులు

మాడుగులపల్లి, ఫిబ్రవరి 21ప్రభాత వార్త



ఇటీవల నూతనంగా ఎన్నిక కాబడిన వార్డు సభ్యులకు, ప్రజా ప్రతినిధులకు, పంచాయతీ రాజ్, గ్రామీణభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఆధ్వర్యంలో, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలులో భాగంగా, పేదరిక నిర్మూలనకు, మహిళల అభివృద్దకి, సుస్థిర గ్రామీణ అభివృద్ధి కొరకు, సభ్యులకు సమస్యలపై, చట్టం పై అవగాహన కలిగివుండాలని శిక్షణా తరగతులను, మొదటి విడతలో భాగంగా దిగ్విజయంగా పూర్తిచేసిన, కల్వలపాలెం, బొమ్మకల్, పాములపాడు, భీమనపల్లి, తోపుచర్ల, కుక్కడం, చిరుమర్తి, ఆగమోత్కూర్, పోరెడ్డి గూడెం, గండ్ర వాని గూడెం,ఇసుకభావిగూడెం, సీత్యా తండా,గురప్ప గూడెం గ్రామాల వార్డు సభ్యులకు పార్టీసిపేషన్ పత్రాలను అందచేశారు. కార్యక్రమం లో, ఎంపిడిఓ వంశిదర్, ఎంపిఓ సంగీత,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులున్నారు.

## కాకతీయ వన విహార్ ను సందర్శించిన అల్టిట్యూడ్ విద్యార్థులు

భీమదేవరపల్లి/ఎల్కతుర్తి:ఫిబ్రవరి 21(ప్రభాతవార్త)

ఎల్కతుర్తి మండలంలోని అల్టిట్యూడ్ హై స్కూల్ విద్యార్థులు కాకతీయ వనవిహార్‌ను విద్యా విహారంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు విద్యార్థులకు అటవుల ప్రాముఖ్యత, అటవీ సంపద ప్రయోజనాలు మరియు సంరక్షణ అవసరంపై విస్తృతంగా అవగాహన కల్పించారు.సుమారు 89 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న కాకతీయ వనవిహార్‌లో అనేక రకాల ఔషధ మొక్కలు విభిన్న జాతుల చెట్లు, విశాలమైన లోటస్ పాండ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ప్రకృతి మధ్యలో విద్యార్థులు సంచరిస్తూ వృక్షజాలం, పక్షి జాలం, జీవ వైవిధ్యం గురించి తెలుసుకున్నారు. పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఆట వస్తువులు వారికి ఆనందాన్ని కలిగించాయి. అటవుల ప్రాధాన్యం గాలి కాలుష్య నియంత్రణ, వర్షపాతం సమతుల్యత, జీవ వైవిధ్య పరిరక్షణ, భూక్షయం నివారణ, వన్యప్రాణుల రక్షణ వంటి అంశాల్లో కీలకమని వివరించారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు, పాఠశాల ప్రిన్సిపల్ నవీన్, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి, ఉపాధ్యాయులు మమత, స్వప్న, కావ్య, కవిత, అనుష తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల హామీల అమలు దిశగా సీఎం కృషి



శాయంపేట,ఫిబ్రవరి 21,(ప్రభాత వార్త)

శాయంపేట మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హనుమకొండ జిల్లా అధ్యక్షులు పొడిశెట్టి గణేష్ ఆధ్వర్యంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ మేరకు గణేష్ మాట్లాడుతూ మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుండటంపై హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, గౌరవ పెన్షన్ తదితర హామీలను అమలు చేసే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గిద్దమారి సురేష్,పల్లెబోయిన సారయ్య,బాసాని విద్యాసాగర్, గిద్దమారి రామన్న, యూత్ జిల్లా అధ్యక్షుడు కొమ్ముల శివ, మండల యూత్ అధ్యక్షుడు ముంజల నాగరాజు, మండల ఉపాధ్యక్షుడు ఎండి రఫీ, కోశాధికారి కానుగుల నాగరాజు, టౌన్ ప్రెసిడెంట్ రంగు మహేందర్, నమితభాజీ అశోక్ రాజ్, మహమ్మద్, తుమ్మ ప్రభాకర్, అరికెళ్ల వీరయ్య, మైలారం గ్రామ ఉద్యమకారుల అధ్యక్షుడు దూదిపాల జోగి రెడ్డి, జూపాక సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ లేని ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ విక్రయంపై కట్టుదిట్టం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

జిల్లాలో రహదారి భద్రతను బలోపేతం చేయడానికి కీలక నిర్ణయం తీసుకున్నారు. హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ విక్రయంపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఫిబ్రవరి 20న ఇచ్చిన సూచనల మేరకు పౌర సరఫరాల శాఖ ద్వారా శనివారం సర్క్యులర్ విడుదలైంది.జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, ప్రజల్లో అవగాహన పెంపు లక్ష యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. హెల్మెట్ వినియోగం ప్రాణరక్షణకు అత్యవసరమని, కుటుంబాల సంక్షేమం దృష్ట్యా ప్రతి ద్విచక్ర వాహనదారు హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని సర్క్యులర్‌లో స్పష్టం చేశారు.జిల్లాలోని అన్ని పెట్రోల్ బంక్ యజమానులు, నిర్వాహకులు కింది అంశాలను కచ్చితంగా అమలు చేయాల్సి ఉంటుంది:హెల్మెట్ ధరించకుండా వచ్చిన ద్విచక్ర వాహనదారులకు ముందుగా హెల్మెట్ ధరించేలా అవగాహన కల్పించాలి.సంబంధిత సిబ్బందికి ఈ ఆదేశాలపై తగిన శిక్షణ, అవగాహన కల్పించాలి.ఈ ఆదేశాలను జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల్లో కచ్చితంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఉల్లంఘనలు చోటుచేసుకుంటే చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.రహదారి భద్రత ప్రతి పౌరుని బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చుని, ముఖ్యంగా యువత హెల్మెట్ వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.జిల్లా వ్యాప్తంగా ఈ నిర్ణయం అమల్లోకి రావడంతో, రాబోయే రోజుల్లో హెల్మెట్ వినియోగంపై మరింత కట్టుదిట్టమైన తనిఖీలు జరిగే అవకాశముందని తెలుస్తోంది.

# నిండు ప్రాణం ఖరీదు రూ.80 లక్షలు

కెమికల్ కంపెనీల కాటుకు మరో బలి
వి.జె. సాయి కంపెనీలో కార్మికుడు మృతి
పరిహారం ప్రకటించిన యాజమాన్యంసారు మాకొద్దు ఈ కంపెనీలు'..
భయంతో బిక్కుబిక్కుమంటున్న దోతి గూడెం ప్రజలు
తూతూ మంత్రంగా తనిఖీలు..



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**

భూదాన్ పోచంపల్లి మండలంలోని దోతి గూడెం గ్రామ శివారులో ఉన్న వి.జె. సాయి కెమికల్ కంపెనీలో జరిగిన ప్రమాదం మరో కుటుంబాన్ని శోకసంద్రంలో ముంచింది. కంపెనీలో పనిచేస్తున్న దార ప్రవీణ్ అనే కార్మికుడు విధి నిర్వహణలో ఉండగా ప్రమాదానికి గురై మృతి చెందడంతో స్థానికంగా తీవ్ర ఆందోళన నెలకొంది.మృతుడి కుటుంబానికి కంపెనీ యాజమాన్యం రూ.80 లక్షల పరిహారం ప్రకటించగా, తక్షణ సాయంగా రూ.5 లక్షలు అందజేసింది. అయినప్పటికీ, తరచూ జరుగుతున్న ప్రమాదాల నేపథ్యంలో పరిహారం కాదు, ప్రాణ భద్రత కావాలని కార్మికులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నిబంధనలకు తూట్లు.. కాలుష్యంతో అల్లాడుతున్న గ్రామాలు..**

.దోతి గూడెం పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన రసాయన పరిశ్రమలు కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటించకుండా యథేచ్ఛగా వ్యవహరిస్తున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఫ్యాక్టరీల నుంచి వెలువడుతున్న విష వాయువులు, రసాయన వ్యర్థాలతో గాలి, నీరు కలుషితమై ప్రజలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. పంటలు దెబ్బతినడం, తాగునీరు కలుషితం కావడం వంటి సమస్యలు రోజువారీగా



ఎదురవుతున్నాయని వాపోతున్నారు.

**నిత్యం ప్రమాదాలు.. భయాందోళనలో కార్మికులు.**

..కెమికల్ కంపెనీలలో తరచూ ప్రమాదాలు, లీకేజీలు జరుగుతున్నప్పటికీ, యాజమాన్యాలు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయడం లేదని కార్మికులు ఆరోపిస్తున్నారు. సరైన రక్షణ పరికరాలు లేకుండా పని చేయాల్సి వస్తోందని, ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తూతూ మంత్రంగా తనిఖీలు.. ప్రజల్లో ఆగ్రహం...కాలుష్య నియంత్రణ మండలి, సంబంధిత అధికారులు పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. తనిఖీలు కేవలం నామమాత్రంగానే జరుగుతున్నాయని, అధికారులు కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

మాకొద్దు ఈ కంపెనీలు, గ్రామస్తుల ఆవేదన

.నిత్యం ప్రమాదాలు, కాలుష్యంతో జీవించడం కష్టంగా మారిందని గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాణ భద్రతకు హామీ ఇవ్వలేని కంపెనీలు తమ ప్రాంతంలో కొనసాగకూడదని, ప్రభుత్వం వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్..**

ప్రమాదానికి బాధ్యులపై కేసులు నమోదు చేసి, భద్రతా ప్రమాణాలు పాటించని పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, కార్మిక సంఘాలు కోరుతున్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, కాలుష్య నియంత్రణ అధికారులు సమగ్ర తనిఖీలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## తెలుగు భాష అంతరించిపోకుండా చూడాలి

**తుంగతుర్తి . ఫిబ్రవరి 21. ప్రభావతవార్త.**

తెలుగు భాష అంతరించిపోకుండా నేటి తరం బాలబాలికలకు యువతన్నర తెలుగు భాషను ఆదరించాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. శనివారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం లో జరిగిన ప్రపంచ కవుల మహాసభలో పాల్గొని మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ డిజిటల్ రంగాలలో స్మార్ట్ ఫోన్లు స్మార్ట్ టీవీల కాలంలో తెలుగు భాష అంతరించిపోకుండా చూడాలని అన్నారు పర భాష కళ్ళజోడు లాంటిదని అమ్మ భాష కలలాంటిదని అన్నారు. ఈ మాసవులు తుంగతుర్తి




మండల కేంద్రానికి చెందిన ఎర్ర హరికృష్ణ ఆటవెలది పద్యాలతో తమ వారిని వినిపించారు ఈ సందర్భంగా మాజీ పూర్వ జానపద పొట్లూరి హరికృష్ణ వీరికి ప్రశంసా పత్రాలతో జ్ఞాపికలతో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోపాలకృష్ణ, ఆర్ . డి విల్సన్ కవులు పాల్గొన్నారు.

## వెంకటరమణారెడ్డి నివాసంపై దాడికి యత్నించ్నడ హేయమైన చర్య.

**తుంగతుర్తి. ఫిబ్రవరి 21. ప్రభావతవార్త.**

ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి నివాసంపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి యత్నించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ మండల అధ్యక్షులు నారాయణదాస్ నాగరాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాప్రతినిధి ఇంటిపై దాడికి యత్నించడం అధికార కాంగ్రెస్ అహంకారం, దుర్మార్గపు చర్యకు నిదర్శనం అని ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా కాంగ్రెస్ వ్యవహరిస్తుందనీ అన్నారు.వెంకటరమణారెడ్డి విసిరిన సవాల్ ను స్వీకరించలేక, ఆయన ఇంటి పైకి రౌడీలను పురమాయించడం కాంగ్రెస్ ప్రతీకార రాజకీయానికి అద్దంపడుతుందన్నారు .కామారెడ్డిలో కేసీఆర్,రేవంత్ రెడ్డిలను ఓడించడాన్ని జీర్ణించుకో లేక మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీని ఒంటరిగా ఎదుర్కోలేక.. కాంగ్రెస్, తీళీళీ లు ఏకమై కక్షా రాజకీయం చేస్తున్నాయన్నారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ మల్లె పాక సాయిబాబు , కత్తుల నరేష్, లింగయ్య, అంబటి రమేష్, యాదగిరి, రఫిక్, సాయికృష్ణ, నవీన్, అనిల్, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు...

## యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**



జిల్లాలో సోమవారం నిర్వహించే ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. , సోమవారం రోజున కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి సమస్యలపై దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. వివిధ శాఖలకు సంబంధించిన వినతులు, ఫిర్యాదులు, అభ్యర్థనలను స్వీకరించి సంబంధిత అధికారులకు పంపించి తక్షణ చర్యలు తీసుకునేలా చూస్తామని తెలిపారు.జిల్లాలోని ప్రజలకు భూ, ఆదాయ, పింఛన్, సంక్షేమ, పౌర సరఫరా తదితర సమస్యలు ఉన్నట్లయితే నేరుగా కలెక్టరేట్‌కు వచ్చి తమ ఫిర్యాదులను సమర్పించాలని కలెక్టర్ సూచించారు.ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష యమని, ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పదవ తరగతి ఇంటర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం



**తిరుమలగిరి ఫిబ్రవరి 21 ప్రభావతవార్త.**

తిరుమలగిరి మున్సిపాలి అనంతరం మోడల్ స్కూల్లో పదో తరగతి మరియు ఇంటర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పలు విద్యార్థులు మాట్లాడుతూ అనంతరం మోడల్ స్కూల్లో చదువులు అభ్యసించడం ఎంతో ఆనందకరమని ఈ పాఠశాలను వదిలి వెళ్లాలంటే చాలా బాధాకరంగా ఉందని అన్నారు అయినా పై చదువులకు వెళ్లాలంటే తప్పదన్నారు ఇలాంటి విద్యాలయంలో చదివిన మాకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని వారు అన్నారు ఎక్కడికి వెళ్లినా ఇలాంటి గురువులను దృష్టిలో పెట్టుకొని మునుముందు మంచి పేరు పఖ్యాంతాలు తెస్తామని చెప్పారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదుగుతూ ఉన్నత శిఖరాలు అవరోధించాలన్నారు ఎక్కడికి వెళ్లినా పాఠశాలను మరవకుండా పాఠశాల కు పేరు ప్రఖ్యాతలు తేవాలని వారన్నారు నేడు విద్యార్థి దిశ నుండి మీరు కూడా ఉపాధ్యాయ మిత్రులకి రావాలన్నారు కలెక్టర్ ఎస్పీ ఎమ్మెల్యే ఏ స్థాయిలో ఉన్న ఒక టీచర్ మాత్రమే అలాంటి వారిని తయారు చేయగలగా సత్తా ఉన్న వ్యక్తి ఉపాధ్యాయుడు అని వారన్నారు ఇలాంటి ఉపాధ్యాయ వృత్తిలో ఉండి మీరు కూడా మంచి మనలను పొందుతూ ఇలాంటి వృత్తుల కొనసాగాలని వారన్నారు ఈ కార్యక్రమంలో ఆ కళాశాల ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. 10 వ తరగతి మరియు ఇంటర్ విద్యార్థుల వీడ్కోలు.ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్ ఉపాధ్యాయులు పాల్గొనారు

## గౌడల మేనిఫెస్టో హామీలను వెంటనే అమలు చేయాలి

**అడ్డగూడూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ఎన్నికల్లో గౌడలకు ఇచ్చిన మేనిఫెస్టో హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల మల్లేష్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారంఅడ్డగూడూరు మండలంలోని చౌల్లరామారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గౌడలకు గుర్తింపు కార్డులు జారీ చేయడం, గౌడ కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటు వంటి హామీలను ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు.అదేవిధంగా విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు అనుమతులు ఇవ్వడంతో కలుగీత వృత్తిదారుల జీవనోపాధి దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే బడ్జెట్ సమావేశాల్లో గౌడ వృత్తిదారులకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి గౌడ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి పూర్తిస్థాయి కమిటీని నియమించాలని డిమాండ్ చేశారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరును పెట్టాలని కోరారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియాను వెంటనే విడుదల చేయాలని, లేకపోతే "చలో అసెంబ్లీ" కార్యక్రమంతో ముట్టడి చేస్తామని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ తరఫున ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు అనంతల దేవాంజి గౌడ్, చిత్తలూరు సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.